సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

సోమవారం 1-1-2018



కొత్త జోష్!

- న్యూ ఇయర్‌కు ఘనస్వాగతం
- ఊరూవాడా యువత కేరింత
- జిల్లాకేంద్రంలో కిక్కిరిసిన బేకరీలు
- వేలల్లో అమ్ముడుపోయిన కేకులు
- పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు

వివరాలు 7లో

కందనూలు

జిల్లాలో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు **80**వేలు

అనధికారికంగా ఉన్న కనెక్షన్లు **5000** (అంచనా)

220కేవీ సబ్‌స్టేషన్లు **02**

132కేవీ సబ్‌స్టేషన్లు **01**

33/11కేవీ సబ్ స్టేషన్లు - **79**

నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్లు **10**

సోలార్ ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్ **200**మెగావాట్లు



పొలంలో నడుస్తున్న బోరు మోటారు

24/7

నిరంతర విద్యుత్

- వ్యవసాయానికి కోతల్లేని కరెంట్ సరఫరాకు శ్రీకారం
- ట్రయల్‌రన్ విజయవంతం కావడంతో ఇక పూర్తిస్థాయిలో అమలు
- రైతన్నకు తప్పనున్న కరెంట్ కష్టాలు
- జిల్లాలో ప్రతిరోజూ 4 మిలియన్ యూనిట్లు డిమాండ్

ఆటో స్టార్టర్లపై ప్రత్యేక డ్రైవ్



జిల్లాలోని రైతులకు 24గంటల కరెంట్‌ను గత అర్ధరాత్రి నుంచి ప్రారంభించాం. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేసేందుకు అన్నీ సిద్ధం చేస్తున్నాం. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని గతంలో ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశాం. మరో 15 రోజుల సమయం ఇచ్చి వీటిని తీసివేసేందుకు మండలాల వారీగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం.

– విద్యాసాగర్, డీఈ, నాగర్‌కర్నూల్

నాగర్‌కర్నూల్ టౌన్: ఇకపై పొలం గట్లపై నిద్రించే కష్టాలు రైతన్నలకు తీరనున్నాయి. రెప్పపాటు కూడా కరెంట్‌కోతలు ఉండవు. ఎండిపోయి కనిపించే పొలాలు కనిపించవు. ఇందుకోసం ప్రభుత్వం ఇదివరకే వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ప్రయోగాత్మకంగా డిసెంబర్ 31న కూడా పగలంతా రైతులకు కరెంట్‌ను అందజేసి తమ సామర్థ్యాలను విద్యుత్ శాఖ పరీక్షించుకుంది. ఇది విజయవంతం కావడంతో కొత్తసంవత్సరంలో అడుగుపెట్టిన మరుక్షణమే జిల్లావ్యాప్తంగా అర్ధరాత్రి 12గంటలకే నిరంతర విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. గతంలో రోజుకు నాలుగు గంటలు మాత్రమే కరెంట్ ఇచ్చిన కాలాన్ని కూడా చూడగా..ప్రస్తుతం 24 గంటలు విద్యుత్ అందజేస్తుండడంతో రైతుల ముఖాల్లో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ నుంచి 24 గంటల కరెంట్ అందిస్తామని చెప్పినా అంతకంటే ముందుగానే రైతులకు ఉచిత విద్యుత్‌ను అందజేస్తోంది. ముఖ్యంగా ఈ ఏడాది కేఎల్‌ఐ కాల్వల ద్వారా నీరందడం, జిల్లాలో 300 చెరువులు, కుంటలు నింపడంతో ఈ రబీలో అటు వేరుశనగ, ఇటు వరి సాధారణ విస్తీర్ణాన్ని మించి సాగయింది. చెరువులు, కాల్వలు అందుబా

మిగతా 2వ పేజీలో ▶

భోజనం చేస్తున్న విద్యార్థులు



సంక్షేమంలో పౌష్టికాహారం

- నేటినుంచి కస్తూర్బా, మోడల్, గురుకులాల్లో నాణ్యమైన భోజనం
- పక్కా ప్రణాళికతో కొత్త మెనూ రూపకల్పన
- నెలలో ఐదేసి రోజులు మాంసాహారం
- వారంలో నాలుగు రోజులు గుడ్డు
- 15వస్తువులతో కూడిన నిత్యావసర వస్తువుల కిట్ సైతం పంపిణీ
- జిల్లాలో 5,560 విద్యార్థినులకు లబ్ధి

అచ్చంపేట: విద్యార్థులకు పౌషికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించేందుకు శ్రీకారం చుట్టుంది. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ)మోడల్ స్కూల్ హాస్టళ్ల బాలికలకు, గురుకులాల విద్యార్థులకు ఒకే

మిగతా 7వ పేజీలో ▶

అధికం..

రూ.25కోట్లకు పైగానే!

- కొత్త సంవత్సరం వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- తిమ్మాజిపేట డిపో నుంచి వైన్స్, బార్లకు భారీగా సరఫరా

- తిమ్మాజిపేట

వివరాలు 3లో ▶

పెండింగ్ కాల్వలు పూర్తి చేసి నీళ్లందిస్తాం

- 60ఏళ్ల రైతుల కల నెరవేరింది
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

16లో

▶ మొదటి పేజీ తరువాయి

టులో లేని రైతులకు బోరు మోటార్లు ఉండటంతో భూగర్భజలాలు కూడా గతేడాదితో పోలిస్తే ఈసారి మెరుగుపడ్డాయి. దీంతో ఈ యాసంగి సీజన్‌లో రైతులకు కరెంట్ అవసరం ఎంతగానో ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అనుకున్న గడువు కంటే ఆరు నెలల ముందుగానే 24గంటల ఉచిత విద్యుత్ అందించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిరంతర విద్యుత్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు విద్యుత్‌నందించేందుకు జిల్లాలోని విద్యుశాఖ అధికారులు కూడా పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యారు. గతేడాది నుంచి జిల్లాలో కొత్త సబ్‌స్టేషన్లు నిర్మించడంతో పాటు ఉన్న సబ్‌స్టేషన్ల సామర్థ్యాలను మెరుగుపర్చారు. అందులో భాగంగా 15కు పైగా కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైతులకు 24గంటల కరెంట్ వ్యవసాయానికి అందించనున్నడంతో రైతన్నలు రాత్రివేళలో పొలాలకు వెళ్లి కరెంట్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండదు. రైతులు తమకు ఇష్టం వచ్చిన సమయాల్లో మోటార్లు ఆన్ చేసుకుని పొలాలకు నీరు పారించుకునే వెసులుబాటు కలగనుంది.

జిల్లాలో 4మిలియన్ యూనిట్ల డిమాండ్

జిల్లాలో 24గంటల కరెంట్ అందుబాటులోకి వస్తే నాలుగు మిలియన్ యూనిట్ల వరకు డిమాండ్ ఉంటుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుతం రోజూకు రెండు మిలియన్ యూనిట్ల డిమాండ్ ఉంది. నవంబర్‌లో 15రోజుల పాటు ప్రయోగాత్మకంగా 24 గంటల కరెంట్‌ను అందించినప్పుడు 2.5 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. ఆ సమయంలో రబీ సీజన్ పూర్తిగా ప్రారంభం కాకపోవడం, జిల్లాలో వరినాట్లు వేయకపోవడంతో డిమాండ్ తక్కువగా ఉంది. కానీ ప్రస్తుతం వరి, వేరుశనగ పంటలు మధ్యస్థ దశలో ఉండటంతో డిమాండ్ పెరిగి నాలుగు యూనిట్లకు చేరుకోవచ్చని చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా 80వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి అదనంగా మరో ఐదువేల వరకు అనధికారిక కనెక్షన్లు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

సబ్‌స్టేషన్ల ఆధునికీకరణ

వ్యవసాయానికి రోజంతా విద్యుత్‌ను అందించేందుకు సరిపడా విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు సంవత్సరం క్రితమే పనులు ప్రారంభించారు. ప్రస్తుతం జిల్లాలో రెండు 220 కేవీ సబ్‌స్టేషన్లు, ఒక 132 కేవీ సబ్‌స్టేషన్ ఉంది. వీటికి కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్టూరు నుంచి విద్యుత్ సరఫరా అవుతుంది. ఇటీవల జిల్లాకేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్దనున్న 132 కేవీ సబ్‌స్టేషన్‌ను 220 కేవీకి అప్‌గ్రేడ్ చేశారు. దీంతో పాటు కొల్లాపూర్ నియోజకవర్గంలోని సింగోటంలో మరో 220 కేవీ, అచ్చంపేటలో 132 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటితో పాటు వివిధ గ్రామాలలో 33/11కేవీ సబ్‌స్టేషన్లు 79ఉన్నాయి. వీటికి అదనంగా మరో పది దాకా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఎక్కడైనా పవర్ బ్రేక్‌డౌన్ అయినప్పుడు ప్రత్యామ్నాయంగా విద్యుత్‌ను అందించేందుకు సైతం విద్యుత్ అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో నీటి ఆధారితంగా వచ్చే విద్యుత్‌పైనే కాక సోలార్ పవర్‌ను కూడా వినియోగిస్తున్నారు. జిల్లాలో 10సోలార్ పవర్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ శాఖకు 200మెగావాట్ల విద్యుత్ అదనంగా వస్తుంది.

24/7

నిరంతర విద్యుత్

ఆటో స్టార్టర్లు తీయాల్సిందే..

గతంలో వ్యవసాయానికి పరిమిత సమయం మాత్రమే విద్యుత్ అందుతుండడంతో రైతులు మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను అమర్చారు. దీంతో కరెంట్ వచ్చిన వెంటనే మోటార్ ప్రారంభమయ్యేది. ప్రస్తుతం 24గంటల విద్యుత్ సరఫరా ఉండడంతో వీటిని తీసేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల మోటార్ ఎప్పుడూ నడుస్తుండటంతో భూగర్భ జలాలు తక్కువ అవడమే కాక మోటార్లు కూడా త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. బోరుమోటార్లకు ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్లను తీసివేయకపోతే విద్యుత్ శాఖాధికారులే వచ్చి స్వయంగా తొలగిస్తామని చెబుతున్నారు.



ఆటోమేటిక్ స్టార్టర్

ప్రయోగం విజయవంతం

జిల్లాలోని రైతులకు నవంబర్‌లో 15 రోజులపాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను ప్రయోగాత్మకంగా అందించారు. జిల్లాలో ఈ సమయంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా విజయవంతమైంది. గతంలో పరిమిత గంటలకే విద్యుత్ అందడంతో ఆ సమయంలోనే రైతులంతా తమ మోటార్లను ఆన్ చేసుకునేవారు. జిల్లాలో ఒక్కో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌పై 18 నుంచి 20 మోటార్ కనెక్షన్లు ఉండటంతో వారం రోజులకోసారి ట్రాన్స్‌ఫార్మర్‌లో సమస్య తలెత్తుతుండేది. కానీ ట్రయల్‌రన్‌లో 15రోజులపాటు అందించిన నిరంతర విద్యుత్‌లో ఇలాంటి సమస్యలు చాలా వరకు తగ్గాయని అధికారులు చెబుతున్నారు. రైతులు ఇష్టమున్న సమయంలో వారు మోటార్లు ఆన్‌చేసుకోవడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ తగ్గడమే దీనికి కారణమని భావిస్తున్నారు.

‘ఆర్థిక ఎదుగుదల పేరుతో కులాల మధ్య చిచ్చు’

నాగర్‌కర్నూల్: ఆర్థిక ఎదుగుదల పేరుతో టీఆర్‌ఎస్ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చు పెడుతుందని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలియాదవ్ అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాదాసి కురుమలను ఎస్సీలో కలుపుతామని ఆశపెట్టి గొర్రెల విషయంలో గొల్ల, కురుమలకు మధ్య చిచ్చు పెట్టడం జరిగిందన్నారు. మూడేళ్ల నుంచి బీసీ కార్పొరేషన్‌కు ఒక్క పైసా కూడా కేటాయించలేదని, గతంలో మంజూరైన యూనిట్లకు కూడా సబ్సిడీ విడుదల చేయలేదన్నారు. కేవలం టీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గొల్లకురుమలు జ్ఞానవంతులైనట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. గ్రామాల్లో గొల్లకురుమల సొసైటీలు ఎప్పటి నుంచో ఉన్నాయన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. సబ్సిడీ గొర్రెల పేరుతో లబ్ధిదారులకు రోగాలబారిన పడిన గొర్రెలు పంపిణీ చేశారన్నారు. వీటి బాగోగులకు ఇప్పటి వరకు ఒక్క డాక్టర్‌ను కూడా నియమించలేదని, గడ్డి, మందులు కూడా లేవన్నారు. జిల్లాలో 38వేల యూనిట్లకు మొదటి విడతలో 19వేల యూనిట్లు పంచాల్సి ఉన్నా.. ఇప్పటివకు కేవలం 5,914 యూనిట్లు మాత్రమే పంపిణీ చేయడం జరిగిందన్నారు. మార్చి 2018 వరకు మరో 13వేల యూనిట్లు పంచడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. మొదటి విడతకే ఇంత ఇబ్బందులు పడుతుంటే మరి రెండో విడత గొర్రెలను ఇవ్వడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కల్లబొల్లి మాటలతో బీసీలను మోసం చేయడం మానుకోవాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ మణెమ్మ, నిరంజన్, పాలమూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తపాలా ఉద్యోగుల సమావేశం

తెలకపల్లి: మండలకేంద్రంలోని శివగంగ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఉదయం 11గంటలకు తపాలా ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు తపాలా ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు జి.శంకరయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి తపాలా సంఘం జాతీయ నాయకులు మహదేవయ్య హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జీడీఎస్ ఉద్యోగుల సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి జిల్లాలోని అన్ని తపాలా, జీడీఎస్ ఉద్యోగులు హాజరుకావాలని కోరారు.

అధికం.. రూ.25 కోట్లకు పైగానే!



తిమ్మాజీపేట డిపో నుండి వైన్స్‌లకు మద్యం తీసుకువెళ్తున్న కార్మికులు

- 'నూతన' వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- డిపో నుంచి వైన్స్, బార్లకు భారీగా సరఫరా

తిమ్మాజిపేట(నాగర్ కర్నూల్): కొత్త సంవత్సరం వేడుకలు 'మత్తు'గానే జరిగినట్లు చెప్పొచ్చు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉమ్మడి జిల్లాలోని వైన్స్‌లు, బార్లకు సరఫరా అయిన మద్యాన్ని పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతోంది. ఉమ్మడి జిల్లా జిల్లా మొత్తానికి మద్యం సరఫరా చేసే డిపో తిమ్మాజిపేటలో ఉంది. ఇక జిల్లాలో మొత్తంగా 225 వైన్స్, బార్లు ఉన్నాయి. వీటి యాజమానులు గత ఏడాది ఇదే సమయంలో 1,94,266 కాటన్ల మద్యం, 1,76,287 కాటన్ల బీరు తీసుకువెళ్లారు. ఈ మద్యం విలువ రూ.95.70 కోట్లు. ఈసారి రూ.121.58 కోట్ల విలువైన 2,36,005 కాటన్ల మద్యం, 3,41,520 కాటన్ల బీర్లు తీసుకువెళ్లారు. అంటే గత ఏడాదితో పోలిస్తే ఉమ్మడి జిల్లాలోని మద్యం ప్రియులు రూ.25.88 కోట్ల మద్యం అదనంగా సంబరాల్లో ఉపయోగించినట్లు!

ఎన్‌సీసీ జాతీయ క్యాంప్‌కు బాదేపల్లి విద్యార్థి


ఆర్.అశోక్

జడ్చర్ల టౌన్: అస్సాం రాష్ట్రం దీప్‌గడ్ గ్రామంలో సోమవారం నుంచి జరిగే నేషనల్ ట్రెక్కింగ్ ఎక్స్‌పెడిషన్ ఎన్‌సీసీ క్యాంప్‌నకు బాదేపల్లి జెడ్పీహైస్కూల్ విద్యార్థి ఆర్.అశోక్ ఎంపికయ్యాడని ఎన్‌సీసీ అధికారి రఘు తెలిపారు. శిబిరంలో 20 కిలోమీటర్లు అటవీ ప్రాంతంలో వాకింగ్ పరేడ్, బేస్ క్యాంప్‌లో రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలు, పర్వతారోహణంలో శిక్షణ ఇస్తారన్నారు. విద్యార్థి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈఓ మంజులాదేవి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. శిబిరం కోసం ఇప్పటికే విద్యార్థి అస్సాం బయలుదేరి వెళ్లినట్లు రఘు పేర్కొన్నారు.

ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ విజేతకు అభినందనలు


షీల్డ్‌తో క్రీడాకారులు

జడ్చర్ల టౌన్: మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన 4వ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నీలో జడ్చర్లకు చెందిన ఉదయ మెమోరియల్ హైస్కూల్ విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కారుకొండ జెడ్పీహెచ్‌ఎస్‌తో తలపడిన ఉదయ మెమోరియల్ హైస్కూల్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 12 ఓవర్లలో 104 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన కారుకొండ జెడ్పీహెచ్‌ఎస్ కేవలం 64 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా సమీర్, శివ, కృష్ణలు దక్కించుకున్నారు. విజేత జట్టును ఉదయ మెమోరియల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వీణ తదితరులు అభినందించారు.

స్పోర్ట్స్

జాతీయ స్థాయిలో రాణించాలి


విద్యార్థినులతో ప్రిన్సిపాల్, పీఈటీలు

మల్దకల్ (గద్వాల): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో మంచి ప్రతిభకనబర్చాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌లింగం అన్నారు. డిసెంబర్ నెలలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన అండర్–19 స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ బాలికల ఫుట్‌బాల్ సెలక్షన్ పోటీలు నిర్వహించగా.. మల్దకల్ కళాశాలలో చదువుతున్న కల్యాణి, శ్రీవిద్యలు మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరు మొదటి వారంలో బొంబాయిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను ఆదివారం పీడీ జితేందర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు రామాంజనేయులుగౌడ్, నర్సింహులు, పీఈటీలు తిమ్మప్ప, ఫుట్‌బాల్ యూత్ సభ్యులు శ్రీను, కృష్ణ, తిరుమల్, గట్టు రాయుడు, తిమ్మప్ప, బెక్కు మల్దకల్, అశోక్, లక్ష్మణ్ తదితరులు అభినందించారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


శివరాజు


రాజు

గద్వాల: న్యూఢిల్లీలో మంగళవారం నుంచి గురువారం వరకు జరిగే అండర్–19 జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు జోగుళాంబ గద్వాల నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. మండలంలోని రేవులపల్లి గ్రామానికి చెందిన శివరాజు, ధరూరు మండలం భీంపురం గ్రామానికి చెందిన రాజులు జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ఆడనున్నారు. వీరు గత నవంబర్‌లో గజ్వేల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులు శివరాజు, రాజులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు స్థానికంగా ఉన్న కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికై న క్రీడాకారులు రాజు, శివరాజులను ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బీఎస్ ఆనంద్, క్రీడాసమాఖ్య జిల్లా కార్యదర్శి అబ్రహాం, సీనియర్ క్రీడాకారులు చందు, రజనీకాంత్, తిరుపతి, రాజేందర్ తదితరులు అభినందించారు.

అగ్నికి ఆహుతి

- గద్వాల కాటన్ ప్రెస్సింగ్ మిల్లులో భారీ అగ్నిప్రమాదం
- 200లకుపైగా కాలిన పత్తి బోరాలు
- రూ.20లక్షలకు పైగా ఆస్తినష్టం
- ఫైర్ సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెనుప్రమాదం


మంటలలో కాలుతున్న పత్తి బోరాలు


మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

గద్వాల క్రైం: ఓ కాటన్ ప్రెసింగ్ మిల్లులో ప్రమాదవశాత్తు భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో దాదాపు 200లకు పైగా పత్తి బోరాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. సకాలంలో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మరో రూ.2 కోట్ల విలువైన ఆస్తిని కాపాడి భారీ ప్రమాదం తలెత్తకుండా రక్షణ చర్యలు చేపట్టారు. ప్రత్యక్ష సాక్షులు, ఫైర్ సిబ్బంది కథనం ప్రకారం.. గద్వాలలోని కొండపల్లి గ్రామ శివారు జయలక్ష్మి కాటన్ ఇండ్రస్టీస్ మిల్లులో ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. అయితే అక్కడే ఉన్న 200 పత్తి బోరాలకు మంటలు వ్యాపించి దగ్ధమయ్యాయి. గమనించిన కూలీలు మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేయగా మంటలు అదుపులోకి రాలేదు. అప్పటికే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడికి చేరుకుని ఎగిసి పడుతున్న మంటలను సుమారు గంటన్నరపాటు శ్రమించి అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ.20 లక్షలకు పైగా ఆస్తినష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే మిల్లులో ఉన్న రూ.2 కోట్ల ఆస్తిని అగ్నికి ఆహుతి కాకుండా ఫైర్ సిబ్బంది కాపాడగలిగారు. మిల్లులో ఉన్న పత్తి బేలు, గింజల వైపు మంటలు వ్యాప్తించి ఉంటే రూ.కోట్ల విలువ చేసే ఆస్తి అగ్నికి ఆహుతయ్యేది.

ఒక్కో బోరా రూ.10 వేల పైమాటే..

పత్తిని వేరు చేసి బోరాలలో చుట్టుతారు. ఒక్కో బోరా (110) కిలోలు ఉంటుంది. ఇలా సుమారు 200 పత్తి బోరాలు అగ్నికి ఆహుతి అయినట్లు వివరించారు. అయితే ఒక బోర ధర రూ.10 వేలు ఉంటుందని మిల్లు యజమానిలో ఒకరైన రంగారెడ్డి తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ సిబ్బంది రావడంతో భారీ ప్రమాదం తప్పిందన్నారు.

కూలీల భయాందోళన..

ఆదివారం ఉదయం వచ్చిన కూలీలు ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడం చూసి కూలీలు ప్రాణభయంతో పరుగులు తీశారు. అక్కడే ఉన్న మరి కొంతమంది కూలీలు మంటలను ఆర్పేందుకు చర్యలు చేపట్టినా పూర్తిగా అదుపు చేయలేకపోయారు. అప్పటికే ఫైర్ సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కృష్ణారెడ్డి, నరేష్‌గౌడ్, నవీన్‌కుమార్, లక్ష్మణ్‌నాయుడు, ఫసియొద్దీన్, రవికుమార్ చాకచక్యంగా వ్యవహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

25 గంజాయి మొక్కల స్వాధీనం

- రిమాండ్‌కు ఐదుగురి తరలింపు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ సురేందర్‌రావు


వివరాలు వెల్లడిస్తున్న సురేందర్‌రావు

గద్వాల క్రైం: దాదాపు 25 గంజాయి మొక్కలతోపాటు 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు జోగుళాంబ గద్వాల డీఎస్పీ సురేందర్‌రావు వెల్లడించారు. ఆదివారం రాత్రి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తనగల గ్రామానికి చెందిన బోయ ఉమాపతి శనివారం మల్దకల్ మండలం విఠలాపురం నుంచి గంజాయి తీసుకెళ్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. అయితే నిందితుడు ఎక్కడి నుంచి తీసుకెళ్తున్నావని విచారించగా మల్దకల్ మండలం చిప్పదొడ్డికి చెందిన కుమ్మరి రంగన్న నుంచి తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఉదయం చిప్పదొడ్డికి చెందిన కుమ్మరి రంగన్నను విచారించగా తన వ్యవసాయ పొలాంలో గంజాయిని సాగు చేసినట్లు వివరించారన్నారు. ఇంకా ఎవరెవరితో గంజాయి ఉందన్న కోణంలో దర్యాప్తు చేయగా అదే గ్రామానికి చెందిన బోయ నాగన్న అనే వ్యక్తి దగ్గర 2 కిలోల గంజాయిని సైతం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ క్రమంలో ఇటిక్యాల మండలం వావిలాల గ్రామానికి చెందిన ఉప్పరి పరశురాముడు వ్యవసాయ పొలంలోనూ 13 గంజాయి మొక్కలు, వడ్డేపల్లి మండలం తనగలకు చెందిన సంధ్యపోగు ఆంజనేయులు దగ్గర 6 కిలోల గంజాయి గుర్తించామన్నారు. అయితే శనివారం రాత్రి ఇద్దరిని రిమాండ్‌కు తరలించామన్నారు. మరో ముగ్గురుని ఆదివారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలిస్తామన్నారు. అయితే జిల్లాలో మరికొంతమంది వ్యక్తుల వద్ద గంజాయి ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. త్వరలో వారిని సైతం అరెస్టు చేస్తామన్నారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, మల్దకల్ ఎస్‌ఐ నవీన్‌సీంగ్ ఉన్నారు.

రైతులపై కేసులు ఎత్తివేయాలి

దామరగిద్ద (నారాయణపేట): వ్యవసాయ పనుల్లో ఉన్న రైతు రఘువీరారెడ్డిపై కలెక్టర్ గన్‌మెన్‌లు దౌర్జన్యం చేయడం తగదని, వారిపై నమోదు చేసిన అక్రమ కేసును ఎత్తివేయాలని మండల రైతు సంఘం నాయకులు గోపాల్, అంజిలయ్య, బలరామ రైతు సంఘం నాయకులు శివవీరారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వత్తుగుండ్లలో చోటు చేసుకున్న సంఘటనపై ఆదివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులపై కేసులు నమోదు చేయడం సరికాదని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివవీరారెడ్డి, రఘువీరారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పరస్పరం ఫిర్యాదులు..
కలెక్టర్ గన్‌మెన్, రైతుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణపై ఇరువురు పరస్పరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాలతో రైతులు శివవీరారెడ్డి, రఘువీరారెడ్డి మరికొందరు రైతులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించామని, విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే చిట్టెం


రాంమోహన్‌రెడ్డి

మక్తల్: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక తయారు చేసి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన విలేకరులతో మాట్లాడారు. సంగంబండ భీమా రిజర్వాయర్‌లో మూడు టీఎంసీలు, భూత్పూర్ రిజర్వాయర్‌లో 1.5 టీఎంసీల నీటిని నిల్వ ఉంచామని, ఈ నీటితో రబీలో రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు రూ.200 కోట్లతో రోడ్డు పనులు చేపట్టామన్నారు. మిషన్ భగీరథలో నియోజకవర్గానికి 150 ట్యాంకులు మంజూరవగా.. 80 పూర్తయ్యాయని, త్వరలోనే వీటి నుంచి ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. డిగ్రీ కళాశాల మంజూరు చేయిస్తానన్నారు. ఇప్పటికే 280 డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.

చెరువులో పడి మహిళ మృతి


అలివేలమ్మ మృతదేహం

పెద్దకొత్తపల్లి (కొల్లాపూర్): దుస్తులు ఉతకడానికి వెళ్లిన ఓ మహిళ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందింది. ఈ సంఘటన మండలంలోని చెన్నపురావుపల్లిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ నరేష్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకటస్వామి, అలివేలమ్మ(48) భార్యాభర్తలు. శనివారం గ్రామ సమీపంలోని చెరువుకు వెళ్లి భర్త వెంకటస్వామి చేపల వేటకు వెళ్లగా.. అలివేలమ్మ సమీపంలో దుస్తులు ఉతుకుతుంది. ఈ క్రమంలో అలివేలమ్మ ప్రమాదవశాత్తు బట్టలు ఉతకడానికి వెళ్లిన అలివేలమ్మ ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతిచెందింది.రాత్రి అలివేలమ్మ ఇంటికి రాకపోవడంతో చెరువు వద్దకు వెళ్లి వెతకగా నీళ్లలో పడి చనిపోయిన అలివేలమ్మ మృతదేహాన్ని గుర్తించారు. ఆదివారం పెద్దకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో వెంకటస్వామి ఫిర్యాదు చేయగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొల్లాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అలివేలమ్మకు భర్తతోపాటు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

ఘనంగా అయ్యప్ప కలశ ఊరేగింపు

బిజినేపల్లిరూరల్: అయ్యప్ప స్వామి కలశ ఊరేగింపును మండల కేంద్రంలో మాల దారులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణ నుంచి బిజినేపల్లి పురవీధుల గుండా భజన చేస్తూ స్వామివారి ఊరేగింపు చేశారు. రేపు జరిగే మహా పడిపూజ కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి అయ్యప్ప భక్తులు అధికంగా తరలిరావాలని స్వాములు తెలిపారు. కలశ ఊరేగింపును అయ్యప్ప స్వామి పులేందర్‌రెడ్డి కలశ ఊరేగింపు దాతగా ఉన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు శ్రీను, కుర్మయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



కలశ ఊరేగింపులో పాల్గొన్న మాలధారులు

డ్రైయినేజీ పనులు ప్రారంభం

తాడూరు: మండల కేంద్రంలో ప్రధాన రోడ్డును అనుసరించి కిలోమీటర్ మేర నిర్మిస్తున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆదివారం చేపట్టారు. రూ.54 లక్షలతో పనులు చేపట్టినట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు పర్వతాలు, నాయకులు జి.మశన్న, కృష్ణయ్య తెలిపారు. కాల్వ నిర్మించాలనే ఉద్దేశంతోనే బస్టాండ్‌లో డబ్బాలను తొలగించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుంచి పెట్రోల్ బంక్ వరకు పనులు జరుగుతాయన్నారు. నిధుల మంజూరులో శ్రద్ధ వహించిన ఎమ్మెల్యేకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

‘రథయాత్ర’ను విజయవంతం చేయండి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఈనెల 3న పూలే, అంబేద్కర్ జాతర రథయాత్రను నిర్వహిస్తున్నామని, రథయాత్రను జయప్రదం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఒకటో అంబేద్కర్ జాతర కమిటీ నాయకులు బోనాసి రాంచందర్, వీరస్వామి ఆదివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో హైద్రాబాద్‌లోని నిజాం కాలేజీ గ్రౌండ్‌లో లక్షలాది మందితో ఏప్రిల్ 29న అంబేద్కర్ జయంతిని జరపడం జరుగుతుందన్నారు. ఈనెల 3న జరిగే జాతర రథయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం
32.2°/14.2°
31.1/15.0

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

బుల్లితెర

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టర్
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా



వేరుశనగ.. సస్యరక్షణ చర్యలు

- ✦ యాసంగి పంటను ఆశించిన తెగుళ్ల
- ✦ సస్యరక్షణపై వనపర్తి టెక్నికల్ ఏడీఏ నూతన్‌కుమార్ సలహాలు, సూచనలు



తెగుళ్లు సోకిన వేరుశనగ పంట

గోపాల్‌పేట: యాసంగి పంటగా ఉమ్మడి జిల్లాలో రైతులు పెద్దమొత్తంలో వేరుశనగ సాగు చేశారు. తాజాగా పంటలో అక్కడక్కడా పురుగులు, తెగుళ్ల ఆశించాయి. ఈ మేరకు తగిన సస్యరక్షణ చర్యలు పాటించాలని వనపర్తి జిల్లా సాంకేతిక వ్యవసాయ సహాయ సంచాలకులు కె.నూతన్‌కుమార్ సూచిస్తున్నారు. ఈ సందర్భంగా పంటను ఆశిస్తున్న తెగుళ్లు, పురుగులు.. నివారణకు అధికారి ఇచ్చిన సలహాలు, సూచనలు ఇలా ఉన్నాయి.

ఆకు ముడత పురుగు

ఆకుముడత విత్తిన 15 రోజుల నుంచి ఆశిస్తుంది. తల్లి పురుగులు బూడిద రంగులో ఉంటాయి. తొలి దశలో ఆకులపై గోధమ రంగు మచ్చలు ఉంటాయి. లోపల ఆకుపచ్చ రంగులో నల్లని తల కలిగిన పిల్ల పురుగులు ఉంటాయి. ఇవి 2–3 ఆకులను కలిపి గూడు చేసి వాటిలో ఉండి పచ్చదనాన్ని తినడంతో ఆకులన్నీ ఎండి పోతాయి. దీనినే అగ్గి తెగులు అని కూడా అంటారు. దీని నివారణకు ఎకరాకు నాలుగు లింగాకర్షణ బుట్టలు పెట్టి నెక్కల పురుగు ఉనికి, ఉధృతిని గమనించాలి. పొలంలో పరాన్న జీవులు 50 శాతం పైగా ఉన్నప్పుడు క్రిమిసంహారక మందులు వాడాల్సిన అవసరం లేదు. క్వినాల్ ఫాస్ 400 మిల్లీలీటర్లు లేక మోనోక్రోటోఫాస్ 320 మిల్లీలీటర్లు లేక క్లోరిఫైరిఫాస్ 500 మిల్లీలీటర్లు, అసిఫేట్ 300 గ్రాములు లేక ఫ్లూబెండమైడ్ 40 మిల్లీలీటర్లు మందును 200 లీటర్ల నీటికి కలిపి ఎకరంలో పిచికారీ చేయాలి.

పొగాకు లద్దె పురుగు

తల్లి పురుగులు లేత గోధుమ రంగులో ఉండి ఆకుపైన, అడుగు భాగాన గుంపులుగా గుడ్లు పెడతాయి. పిల్ల పురుగులు గుంపులుగా ఉండి ఆకుపై పత్రహరితాన్ని గీకి తింటూ జల్లెడగా మారుస్తాయి. బాగా ఎదిగిన పురుగులు ఆకులను తింటాయి. పగటి వేళ ఈ పురుగులు చెట్ల అడుగు భాగాన లేక మట్టిపెళ్లలు లేక రాళ్ల కింద ఉండి రాత్రి పూట మొక్కలను ఆశించి ఆకులను పూర్తిగా తినివేస్తాయి. దీని నివారణకు వేసవిలో లోతు దుక్కి చేయాలి. నత్రజనిని ఎక్కువ మోతాదులో వాడొద్దు. ఎక్కువ నీటి తడులు పెట్టరాదు. ఎకరాకు నాలుగు లింగాకర్షక బుట్టలు పెట్టి మగ రెక్కల పురుగులను అరికట్టాలి. ఎకరా వేరుశనగ పొలంలో 30–40 ఆముదం, పొద్దు తిరుగుడు మొక్కలు ఎర పంటలుగా ఉండేలా చూడాలి. అలాగే, గుడ్ల సముదాయాన్ని, పిల్ల పురుగులను ఏరి వేయాలి.

కాయ తొలిచే పురుగు

ఈ పురుగు ఎక్కువగా కాయలు నిల్వ ఉంచినపుడు వస్తుంది. తల్లి పురుగులు గోధుమ రంగులో ఉండి, వేరుశనగ కాయలపై తెల్లటి గుడ్లు పెడతాయి. పిల్ల పురుగులు కాయలను తొలిచి విత్తనాల్లోకి వెళ్లి పొడిగా మారుస్తాయి. ఎదిగిన పురుగులు కాయలపై రంధ్రాలు చేసి బయటకు వచ్చి కాయలు, సంచులపై గూళ్లు కట్టుకుంటాయి. దీని నివారణకు కాయల్లో కానీ, విత్తనాల్లో కానీ తేమ శాతం 9కి మించి ఉండరాదు. కిలో కాయలను 5 మిల్లీలీటర్ల వేప నూనె లేదా కానుగనూనె కలిపితే దాదాపు 5 నెలల వరకు కాయ తొలిచే పురుగు నుంచి వేరుశనగను కాపాడవచ్చు.

అధికారి సలహా



కె.నూతన్‌కుమార్, టెక్నికల్ ఏడీఏ, వనపర్తి

వేరుకుళ్ల తెగులు: ఈ తెగులు ఆశించినపుడు తల్లి వేరు కుళ్లిపోయి నలుపు రంగులోకి మారి నుజ్జునుజ్జుగా తయారవుతుంది. చివరికి మొక్కలు చనిపోతాయి. దీని నివారణ కోసం తెగులు సోకిన మొక్కల చుట్టూ నేలను ఒక గ్రాము కార్బండిజమ్‌ను ఒక లీటర్ నీటికి కలిపి నేలంతా తడిచేలా తడపాలి.

మొదలు కుళ్ల తెగులు: ఈ తెగులు విత్తనం మొలకెత్తిన తర్వాత నేలకు ఆనుకుని కాండంపైన నల్లని శిలీంధ్ర బీజాలతో కప్పబడి ఉంటుంది. విత్తనశుద్ధి చేయని పరిస్థితుల్లో ఈ తెగులు ఎక్కువగా ఆశిస్తుంది. దీని నివారణకు తెగులు ఆశించిన మొక్కల మొదళ్ల దగ్గర కార్బండిజమ్, సూంకోజేమ్ రెండు గ్రాములను ఒక లీటర్ నీటికి కలిపి నేలను తడపాలి.

తిక్క ఆకుమచ్చ తెగులు: త్వరగా వచ్చే ఆకుమచ్చ తెగులు, పంట వేసిన 30 రోజుల దశలో ఉన్నప్పుడు ఈ తెగులు ఆశిస్తుంది. ఆకులు పైభాగాన ముదురు గోధుమ వర్ణంలో మచ్చలు ఉంటాయి. దీని నివారణ కోసం ఈ తెగులు నివారణకు ఎకరాకు మాంకోజెబ్ 400 గ్రాములు, కార్బండిజమ్ 200 గ్రాములు, లేదా క్లోరోథలోనిల్ 400 గ్రాములు, లేదా హెక్సాకొనజోల్ 400 మిల్లీలీటర్లు లేదా టెబ్యూకొనజోల్ 200 మిల్లీలీటర్ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి ఓసారి తర్వాత 15 రోజులకు మరోసారి పిచికారీ చేయాలి.

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –ఖాళీగా లేవు
రూ.50 గదులు –ఖాళీగా లేవు
రూ.100 గదులు –ఖాళీగా లేవు
రూ.500 గదులు –ఖాళీగా లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
167	196



శ్రీశైలంలో నీటిమట్టం 869.9 అడుగులు

దోమలపెంట: శ్రీశైలం జలాశయంలో ఆదివారం నీటిమట్టం 869.9 అడుగుల వద్ద నీటి నిల్వ సామర్థ్యం 141.3285 టీఎంసీలుగా ఉంది. జలాశయం ఎగువున పోతిరెడ్డిపాడు ద్వారా 2,000, మల్యాల ఎత్తిపోతల నుంచి హెచ్ఎన్ఎస్ఎస్‌కు 2,701, రేగుమాన్ గడ్డ నుంచి ఎంజీకేఎల్ఐకి 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలం భూగర్భ కేంద్రంలో శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు 2.276 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసి దిగువన సాగర్‌కు 4,247 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

విద్యారంగాన్ని కాపాడేందుకు పోరాటాలు

నాగర్‌కర్నూల్ క్రైం: విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా విద్యారంగ నిధులను మోదీ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని, భవిష్యత్ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 47వ ఆవిర్భావ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1970లో త్రివేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని, నాటి నుంచి నేటివరకు నిరంతరం విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. నేటి పాలకులు విద్యారంగాన్ని విస్మరిస్తున్నారని, నిధులు తగ్గిస్తూ విద్య వినాశనానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. మోదీ అధికారంలోకి వచ్చాక విద్య ప్రైవేటీకరణ, కాషాయీకరణకు పాల్పడుతుందని, విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానించి దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. కుర్మయ్య, వెంకటేష్, వినోద్, భరత్, మల్లేష్, శివ, బాల్‌రాజు, శంకర్ పాల్గొన్నారు.

సంక్షేమంలో పౌష్టికాహారం

▶ మొదటి పేజీ తరువాయి

మెనూ ప్రకారం జనవరి ఒకటి నుంచి భోజనం అందించాలని పాఠశాల విద్యా కమిషన్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల పరిధిలోని వసతి గృహాలు, గురుకులాలు, కళాశాలలు, ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు పెంచిన కొత్త భోజనం భత్యాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చినా కొన్ని గురుకులాల్లో అమలు కాలేదు. ప్రస్తుతం ప్రస్తుతం విద్యార్థులకు సన్న బియ్యం భోజనంతో పాటు గుడ్లు, పండ్లు ఇస్తున్నారు. ఇప్పటివరకు తక్కువ పరిమాణంలో కూరగాయాలు, పప్పు దినుసులు ఉపయోగించే వారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరేది కాదు. తాజాగా సంక్షేమశాఖ పరిధిలోని హాస్టల్స్‌లో ఉంటున్న బాలికలకు వారంలో నాలుగు రోజులు గుడ్లు, నెలలో మూడు రోజులు చికెన్, రెండు సార్లు మటన్‌తో భోజనం వడ్డించేవారు. నెలలో ఎనిమిది రోజులు బూస్ట్/హార్లిక్స్‌తో కూడిన పాలు, 22 రోజులు రాగిముద్ద అందిస్తారు. వీటితో పాటు నిర్ణీత మెనూ ప్రకారం టిఫిన్, లంచ్, సాయంత్రం స్నాక్స్, టీ, రాత్రి డిన్నర్ పెట్టాల్సి ఉంటుంది. పండ్లు, మజ్జిగ, పెరుగు, సాంబారు, నెయ్యి, రసంతో కూడిన మెనూ జనవరి ఒకటి నుంచి అమలు చేయడం కోసం అంతా సిద్ధం చేశారు. జిల్లాలో 20 కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో 3,600 వేల మంది విద్యార్థినులు చదువుతున్నారు. అదేవిధంగా కొల్లాపూర్, కల్వకుర్తి మోడల్ స్కూల్‌లో 520 మంది, ఆరు గురుకులాల్లో 1,440మంది విద్యార్థినులకు సోమవారం నుంచి పూర్తి నాణ్యమైన భోజనం అందనుంది.

పూర్తిగా మారిన మెనూ

కస్తూర్బా, మోడల్ స్కూల్ హాస్టళ్ల బాలికలకు, గురుకులాల విద్యార్థులకు ఇకపై మంచి భోజనం అందించనున్నారు. జాతీయ పౌష్టికాహార సంస్థ నిపుణులను సంప్రదించి పక్కా ప్రణాళికతో కొత్త మెనూ రూపొందించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల మెస్ చార్జీలు పెంచిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా మార్పులు చేపట్టింది. విద్యార్థులకు కొత్త సంవత్సరం కానుకగా తాజాగా సరికొత్త మెనూ అందుబాటులోకి తీసుకొచ్చింది. జనవరి ఒకటి నుంచే మెనూ అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కిచిడీ, పులిహోరాకు చెక్..

గురుకులాల్లో కొన్నేళ్లుగా అల్పాహారం కింద ఉదయం లెమన్ రైస్ లేదా పులిహోర, కిచిడీ అందించేవారు. ఇప్పుడు మారిన మెనూ ప్రకారం అల్పాహారం కింద పూరి, ఇడ్లీ, చపాతి, రవ్వ ఉప్మా, అటుకులు, దోశ, మైసూర్ బోండాలు ఇస్తారు. మధ్యాహ్నం, రాత్రి భోజనంలో పప్పు, సాంబర్, వెజ్ టేబుల్ కర్రీ ఇస్తుండగా, తాజా మెనూ ప్రకారం నెలలో ఐదు రోజులు మంసాహారాన్ని ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో వారంలో నాలుగు రోజులు గుడ్లు ఇస్తారు. నెలలో ఐదు ఆదివారాలు వస్తే మొదటి, మూడు, ఐదో వారంలో చికెన్, రెండు, నాలుగో వారంలో మటన్ ఇవ్వనున్నారు. నెలలో నాలుగు ఆదివారాలు వస్తే రెండుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ ఇవ్వనున్నారు. మిగతా రోజుల్లో పప్పు, కూరగాయాలతో నాణ్యమైన భోజనం అందించాలని నిర్ణయించారు. భోజనం సమయంలో విద్యార్థులకు ప్రత్యేకంగా నెయ్యి, చట్నీ, సాయంత్రం చిరుతిళ్లలో బిస్కెట్‌కు బదులు కుకీస్, పకోడీ తదితర పదార్థాలు ఇవ్వాల్సి ఉంటుంది.

అల్పాహారం..స్నాక్స్

ప్రతిరోజూ ఉదయం విద్యార్థినులకు అల్పాహారం కింద ఆదివారం చపాతి, సోమవారం, గురువారం ఇడ్లీ, మంగళవారం, శుక్రవారం రవ్వ ఉప్మా, బుధవారం పూరీ, శనివారం అటుకుల ఉప్మాను అందజేయాల్సి ఉంటుంది. సాయంత్రంవేళల్లో రోజుకొకటి చొప్పున వెరైటీగా స్నాక్స్ అందిస్తారు. ఆదివారం ఉడకబెట్టిన బఠానీ, సోమవారం పెసర్లు, మంగళవారం పెబర్లు, బుధవారం బొబ్బర్లు, గురువారం అటుకులు, శుక్రవారం పల్లీపట్టి, మొదటి శనివారం గులాబ్‌జామ్, రెండో శనివారం సేమియా పాయసం, మూడో శనివారం రవ్వ కేసరి, నాలుగో శనివారం ఫ్రూట్ సలాడ్ అందించాల్సి ఉంటుంది.



నడింపల్లిలోని కస్తూర్బా బాలికల విద్యాలయం

విద్యార్థినులకు కిట్లు

కస్తూర్బా, మోడల్ స్కూల్ హాస్టళ్ల బాలికలకు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినులకు నిత్యావసర కిట్లును అందజేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. జిల్లాలో 5,560మంది విద్యార్థినులకు లబ్ధికలగనుంది. వీరికి నిత్యం అవసరమయ్యే సబ్బులు, నూనె, బొట్టు బిళ్లలు, డెటాల్, దువ్వెన, పౌడర్ వంటి వాటితో పాటు శానిటరీ న్యాప్కిన్స్ కలిగిన కిట్లను అందజేయనున్నారు. మొత్తం 15రకాల వస్తువులు కలిగిన ఈ కిట్లను మూడు నెలలకు సరిపోయేలా ఒక్కో కిట్‌ను రూ.299లతో ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు ఆయా స్కూళ్లలోని విద్యార్థినీలకు నిత్యావసర వస్తువుల కోసం ప్రతి నెలా రూ.100 చొప్పున చెల్లిస్తున్నా.. అవీ అందడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో విద్యాశాఖ నేరుగా వస్తువులను కొనుగోలు చేసి ఇచ్చేలా చర్యలు చేపట్టింది.

నాణ్యమైన భోజనం అందిస్తాం

కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం. ఇప్పటికే వారు ఇచ్చిన మెనూలో కొన్ని అమలు చేస్తున్నాం. మిగతా వాటిని కూడా విద్యార్థులకు అందజేస్తాం. నెలలో ఐదు ఆదివారాలు వస్తే మూడు వారాలు చికెన్, రెండు వారాలు మటన్ ఇవ్వాలి. – *జహంగీర్ నాయక్ ప్రిన్సిపాల్, బీసీ బాలికల గురుకుల విద్యాలయం, వెల్దూరు*

నేటి నుంచి కొత్త మెనూ

ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన మెనూ జనవరి ఒకటి నుంచి అమలు చేస్తాం. వీరికి విద్యతో పాటు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. పాత మెనూలో కొన్నింటిని తొలగించి కొత్తగా మటన్, అల్పహారాలు చేర్చారు. సాయంత్రం వేళ స్నాక్స్ అమలు చేస్తాం. – *సంధ్యారాణి, ఎస్ఓ, ఉప్పునుంతల కస్తూర్బా విద్యాలయం*

కొత్త జోష్!



వెరైటీ డిజైన్లలో తయారు చేసిన కేకులు

కందనూలు: కోటి ఆశలు.. కొంగొత్త ఊసులు, ఎన్నెన్నో ఆశలు.. ఎన్నో ఆశయాలు, గతకాలపు జ్ఞాపకాలు.. మధురానుభూతులు.. ఇలా సరికొత్త సంకల్పంతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. గతేడాది ఎన్నో ఆటుపోట్లు, జయపజయాలను చవిచూసిన జిల్లా ప్రజలు జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కొత్త ఆశలను స్వాగతిస్తూ డిసెంబర్ 31కి ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లాలో అంబరాన్నంటేలా న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలు కొట్టగానే ప్రజలు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి.. సంబరాలు చేసుకున్నారు. పరస్పరం కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి.. ఆనంద డోలికల్లో తేలియాడారు. మరికొందరు ఎస్ఎంఎస్, వ్యాట్సాప్‌ల ద్వారా తమ సన్నిహితులకు, బంధువులకు సందేశాలు పంపించారు. ఆదివారం జిల్లాకేంద్రంతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తిలో బేకరీలు, స్వీట్ హౌస్‌లు, చికెన్, మటన్ సెంటర్లు కిటకిటలాడాయి. యువత, చిన్నారులు కేక్‌లు, టపాకాయలు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు. వ్యాపారులు వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగానే వెరైటీ డిజైన్లలో కేకులు తయారు చేశారు. నిర్వాహకులు ప్రజలను ఆకట్టుకోవడానికి యజమానులు షాపులను బెలూన్స్‌లతో అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. జిల్లాలోని మద్యం దుకాణాల వద్ద ప్రజలు పెద్దసంఖ్యలో మద్యం కొనుగోలుకు రావడంతో వైన్స్‌ల ముందు బారులు కనిపించాయి. మరోవైపు నూతన సంవత్సరానికి యువత గ్రాండ్‌గా స్వాగతం పలికింది. అర్ధరాత్రి 12 గంటలకు వీధుల్లో కేకులు కటచేసి సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చారు. కేరింతలు కొడవుతూ బైక్‌లపై వీధుల్లో తిరుగుతు సందడి చేశారు. కాగా పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లాలో ప్రధాన రహదారులు, చౌరస్తాలలో తనిఖీలు చేశారు. డ్రంక్అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.





జిల్లాకేంద్రంలో బేకరీల్లో జనం సందడి



* బోరవెల్లిలో జాతర ప్రారంభం
* వేలాదిగా తరలివచ్చిన భక్తులు
* రేపు చెన్న కేశవస్వామి రథోత్సవం

చెన్నకేశవస్వామి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

కల్యాణం.. కమనీయం

మానవపాడు(అలంపూర్): మండల పరిధిలోని బోరవెల్లిలో ఆదివారం జరిగిన చెన్నకేశవస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అర్చకులు, వేదపండితులు చెన్నకేశవుడిని భూదేవి, శ్రీదేవిలను చూడముచ్చటగా తయారుచేసి కల్యాణానికి తీసుకొచ్చారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా కల్యాణ ఘడియ కొనసాగింది. సాయంత్రం నుంచి రాత్రి వరకు అంకురార్పన, బేరిపూజ, పుణ్యావాచనంతో పాటు హంసవాహనంపై స్వామి ఊరేగింపును నిర్వహించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు.



బోరవెల్లిలో కల్యాణం అనంతరం పూల అలంకరణలో భూదేవి, శ్రీదేవి విగ్రహాలు

చౌళుల కాలంనుంచే..

గద్వాల్ కోట నిర్మాణం జరుగకముందే 12వ శతాబ్దంలో చౌళులు పాలించే సమయంలో గిరమ్మ అనే రాణి ఈ ఆలయాన్ని నిర్మించిందని పెద్దలు చెబుతారు. ఆలయానికి చేరుకోవాలంటే ఏడు వాకిళ్లు, ఏడు బోడ్రాయిలు దాటితే కాని చెన్నకేశవుడు దగ్గరకు చేరుకోలేని విధంగా నిర్మాణం జరిగింది. అలాగే పాత శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణాలు కూడా ఆ కాలంలోనే జరిగాయి. సూర్యడు అస్తమించే సమయంలో ఆ సూర్య కిరణాలు చెన్నకేశవుడు పాదలపై పడే విధంగా ఈ నిర్మాణం జరిగింది. అది కూడా మూడు రాత్రుల్లోనే ఒకేరాతితో ఈ ఆలయ నిర్మాణం జరుగడమే ప్రత్యేకం. ప్రస్తుతం చుట్టూ కందకం, శిథిలమైన బురుజు, ఆలయం మాత్రమే ఉన్నాయి. ఒక్క చెన్నకేశవస్వామి ఆలయం మాత్రం చెక్కుచెదరకుండా ఇంకా అలాగే ఉంది. అప్పటినుంచి ఇప్పటివరకు అదే సంప్రదాయం కొనసాగిస్తూ కల్యాణం అనంతరం చెన్నకేశవస్వామితో పాటు భూదేవి, శ్రీదేవి విగ్రహాలను గ్రామం పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఐదు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు.

రథోత్సవానికి సన్నాహాలు..

ఈనెల 2వ తేదీ రాత్రి 10 గంటలకు స్వామి రథోత్సవం నిర్వహిస్తారు. కన్నులవిందుగా సాగే రథోత్సవాన్ని తిలకించడానికి మండల ప్రజలతో పాటు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు. ఐదు రోజులపాటు నిత్య హోమం, పూజలతోపాటు, దేవతా మూర్తుల ఆహ్వానం, గరుడపఠం తదితర కార్యక్రమాలు జరుగుతాయి.



ఆలయ ఆవరణలో కోనేరు





అలంకరణలో చెన్నకేశవస్వామి



ఆధ్యాత్మికం

సుందరగిరి ముస్తా...

కొత్తకోట: మండల పరిధిలోని అప్పరాల గ్రామశివారులో వెలసిన పరమేశ్వర స్వామి జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. సంక్రాంతి పండుగ మాసంలో పరమేశ్వరుడి జాతర నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. ఈ మేరకు సుందరగిరి కొండను నిర్వాహకులు చూడముచ్చటగా ముస్తాబు చేశారు.

శతాబ్దాల కిందటినుంచే..

సుమారు 200 సంవత్సరాల కిందట కొందరు మునులు ఇక్కడి గుహలో తపస్సు చేసి పరమశివున్ని ప్రసన్నం చేసుకొని శివలింగాన్ని ప్రతిష్ఠించుకున్నారని చెబుతారు. ప్రతి ఏడాది పుష్య మాసంలో పౌర్ణమికి దగ్గరగా ఉండే సోమవారం రోజు స్వామి వారి ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడి ఆనవా-యితీ. ఈ ఉత్సవా... నుంచి భక్తులు అధి... మొక్కులు తీర్చుకు... ర్భంగా ఆదివారం ... విగ్రహాలను ఆలయ... అంపయ్య స్వగహం... గుట్టపైకి పల్లకీ సేవ...

నేటినుంచి...
* తెల్లవారుజా...
* తరలిరా...

పూజా కార్యక్ర...

సోమవారం ఉదయ... వారికి అభిషేకం, ... రుద్రాభిషేకం, మహ... క్రమాలు సాగుతాం... నుంచి వీరభద్రుని ... మంగళవారం తెల్ల... భగభగ మండుతున్... ప్రవేశం చేసి వారి ... వేడుక ముగిసిన ... ప్రారంభం అ... తుంది.



ఇటిక్యాల : పెద్దదిన్నెలో రథాన్ని లాగుతున్న భక్తులు

గోవిందా.. హ...

* పెద్దదిన్నెలో మార్మోగిన గోవింద నామం
* వైభవంగా వేంకటేశ్వరుడికి రథోత్సవం

ఇటిక్యాల(అలంపూర్): మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో గోవింద నామస్మరణం మార్మోగింది. శనివారం రాత్రి 12 గంటలకు వేంకటేశ్వరస్వామి రథోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అశేష భక్త జన సమూహం మధ్య యువకుల కేరింతలు.. డప్పుల మోలు మోగుతుండగా స్వామివారం రథం ముందుకు సాగింది. ఆదివారం ఉదయం జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, అలంపూర్ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని పూజలు చేశారు.

బాలానగర్ : చిన్నరేవల్లిలో నిర్వహించిన శకటోత్సవంలో...



...బు

ి అప్పరాలలో జాతర
ామున అగ్నిగుండ ప్రవేశం
నున్న వేలాది భక్తులు

...లకు జిల్లా నలుమూలల
...క సంఖ్యలో పాల్గొని
...ంటారు. జాతర సంద
...రాత్రి స్వామివారి ఉత్సవ
...ు ధర్మకర్త క్రీ.శే.రామళ్ళ
... నుంచి సుందరగిరి
... నిర్వహించారు.

...త్సవాలు..

...ం 6 గంటల నుంచి స్వామి
...రాత్రి 9 గంటలకు మహా
...హా నైవేద్యం, అన్నదాన కార్య
...ు. అర్ధరాత్రి 11 గంటల
...నందికోళ్ల సేవలు ఉంటాయి.
...తెల్లవారుజామున భక్తులు
...ప్పు నిప్పులపై అగ్ని గుండ
...భక్తిని చాటుకుంటారు. ఈ
... తర్వాత జాతర
...వు

ఏర్పాట్లు పూర్తి

జాతరను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశాం. ఈ ఏడు సుమారు 40 వేలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఆలయం ప్రాంగణంలో వీరభద్రుడికి నందికొళ్ల సేవ నిర్వహించిన అనంతరం అగ్నిగుండం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం.
– మాసన్న, సర్పంచు, అప్పరాల


సుందరగిరి ఆలయ ముఖద్వారం

18నుంచి చెన్నకేశవస్వామి ఉత్సవాలు

ప్రారంభమైన అధ్యయన ఉత్సవాలు

జడ్చర్ల టౌన్: గంగాపూర్‌లో పేరుగాంచిన శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ప్రతిఏటా ధనుర్మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈనెల18 నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఆలయ గర్భగుడితోపాటు ప్రాకారాలను శుభ్రం చేస్తున్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో భారీ కేడ్లు, షెడ్డుల నిర్మాణాలు పూర్తి చేశారు. భక్తుల విరాళాలతో యాగశాల నిర్మాణం చేస్తున్నారు. ఇప్పటివరకే టెంకాయలు, తలనీలాలు, ప్రసాదాల వేలం పూర్తయింది. ప్రతి ఏటా నారాయణపేట, మరికల్, మక్తల్, కోస్గి, కొడంగల్‌తో పాటు కర్నాటక, మహారాష్ట్ర నుంచి 2 నుంచి 3లక్షల మంది భక్తులు దర్శించుకునేందుకు వస్తుంటారు. ఈ సారి సంఖ్య పెరిగే అవకాశముందని భావించి అందుకు తగ్గట్టే ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.







ఆలయానికి రంగులు వేస్తున్న కార్మికులు, పూజల్లో పాల్గొన్న భక్తులు

ముహూర్తం ఖరారు

- 27నుంచి మన్యంకొండ బ్రహ్మోత్సవాలు
- 31న రథోత్సవం
- ఏర్పాట్లు ప్రారంభించిన పాలకవర్గం



దేవరకద్ర రూరల్: మన్యంకొండ శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. స్వామివారి ఉత్సవాలు ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని ఈనెల 31న నిర్వహించాలని పాలకవర్గం నిర్ణయించింది. ప్రతి ఏడాది స్వామివారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. రెండు రోజుల్లో ఆలయం మొత్తానికి సున్నం వేయనున్నారు. అలాగే బ్రహ్మోత్సవాల ప్రచారంలో భాగంగా పోస్టర్ల ముద్రణ కూడా పూర్తవుతుంది. సంక్రాంతి పండుగ తర్వాత పోస్టర్‌ను విడుదల చేస్తారు. నెలరోజుల పాటు జరుగే ఈ ఉత్సవాలకు జిల్లా నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కొన్నివేల మంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివస్తారు.

నిత్యం విశేష సేవలు

ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి వారంరోజుల పాటు ప్రతిరోజు రాత్రి స్వామివారికి విశేష సేవలు నిర్వహిస్తారు. దీనికి గాను అర్చకులు వారి ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ ఉత్సవాలు ముగిసిన నెల రోజుల తర్వాత దిగువ కొండ వద్ద నున్న శ్రీ అలివేలుమంగ తాయారు ఉత్సవాలు కూడా ప్రారంభమవుతాయి. దానిని దృష్టిలో పెట్టుకొని కూడా కొండపైన, దిగువ కొండ వద్ద చేసే కార్యక్రమాలపై దేవస్థానం నిర్వాహకులు ఆళహరి మధుసూదన్‌కుమార్, ఈఓ వెంకటాచారి సిబ్బందితో నిత్యం సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ ఏడాది కూడా భక్తుల రద్దీకి తగ్గట్టు వసతులు కల్పించే పనిలో నిమగ్నమై ఉన్నారు.



మన్యంకొండ దేవస్థానం

...ి గోవిందా..


...ే మంత్రి లక్ష్మారెడ్డి

చిన్నరేవల్లిలో శకటోత్సవం

బాలానగర్: మండలంలోని చిన్నరేవల్లిలో ఉత్సాహంగా శకటోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పెద్దరేవల్లిలో శివ పార్వతుల కల్యాణం జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నరేవల్లిలో శకటోత్సవాన్ని ప్రారంభించారు. కాసేపు ఎద్దులబండిపై ఊరేగి ఉత్సాహపరిచారు. పెద్దరేవల్లిలోని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మాటిచ్చారు. అటునుంచి గుట్టపై ఉన్న బండరాళ్లపై కాసేపు సేదతీరారు. అనంతరం మిషన్ భగీరథ పనులను పార్టీ నాయకులు, కార్యకర్తలతో వెళ్లి పరిశీలించారు.


బాలానగర్ : పెద్దరేవల్లి గుట్టపై సేదతీరుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

‘నకిలీ’లో కొత్త మలుపు

- వాది.. ప్రతివాది తరఫున కేసులు వేసిన న్యాయవాది రిమాండ్
- పాస్‌పుస్తకాల కేసులో మరికొందరి అరెస్టుకు రంగం సిద్ధం
- సీరియస్‌గా తీసుకుంటున్న పోలీసులు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు (ఫైల్)

గద్వాల క్రైం : జిల్లాలో నకిలీ పాసుపుస్తకాల తయారీ కేసు కొత్త మలుపు తిరిగింది. ఇప్పటికే జిల్లాలో నకిలీగాళ్లపై పోలీసులు ప్రత్యేక నిఘాతో ముందుకెళ్తున్నారు. ఇప్పటికే కొందరికి అరెస్టు చేయగా.. మరికొందరిని అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. తాజాగా వాది, ప్రతివాది తరఫున కోర్టు కేసులు ఫైల్ చేసిన ఓ న్యాయవాది వ్యవహారం తాజాగా వెలుగు చూడడం గమనార్హం. ఈ విషయమై ఎస్పీ విజయ్‌కుమార్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి.

వాది, ప్రతివాది.. ఒకే న్యాయవాది

భూసమస్య పరిష్కారం కోసం అన్నదమ్ములు ఓ న్యాయవాదిని ఒకరికి తెలియకుండా ఒకరు ఆశ్రయించారు. నకిలీ, ఒరిజినల్ పుస్తకాలతో తనకంటే తనకే భూమి దక్కేలా చూడాలని కోరారు. దీనికోసం ఒకరు రూ.30వేలు, మరొకరు రూ.2లక్షల వరకు ఫీజుగా చెల్లించారు. ఇరువురికీ న్యాయం చేస్తానంటూ ఆయన నమ్మించారు. కోర్టులో స్టేటస్కో తీసుకువస్తా.. ఇక ఎవరూ అటు వెళ్లకుండా న్యాయం చేస్తానని న్యాయవాది చెప్పారు. ఒకరి(వాది)కి న్యాయస్థానం స్టేటస్‌కో ఇవ్వగా ప్రతివాదే వాదిగా చూయించాడు. అయితే ఆ భూమి మరో న్యాయవాది పేరున ఉంది. ఈ మేరకు ప్రతివాది నకిలీ పాసు పుస్తకాలు, ఆర్‌ఓఆర్, పహాణీలు సృష్టించి తన పేరున భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న న్యాయవాది గద్వాల పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలోనే వాది.. ప్రతివాది కేసును వాదించిన కేసులో న్యాయవాదిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అసలు కథ ఇదీ..

గట్టు మండలం సల్కపురానికి చెందిన హుజూరయ్యకు కంబయ్య, బసవయ్య కుమారులు. అయితే కుచ్చినేర్లలో పెద్దల ఆస్తి 20ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందు(సర్వే నంబర్ 496)లోని 9.34 గుంటల వ్యవసాయ భూమిని పెద్దలు తనకు ఇచ్చారంటూ బసవయ్య కుమారుడు మౌలాలి గద్వాల కోర్టులో న్యాయవాది పూజారి శ్రీధర్‌ను కలిశాడు. దీంతో ఆరు నెలల క్రితం న్యాయవాది కోర్టులో దావావేశాడు. కేటీదొడ్డి మండలం రామపురం గ్రామానికి చెందిన కంబయ్య కుమారుడు మొగులయ్య గ్రామంలో ప్రభుత్వ భూములు, సాగులో ఉన్న భూముల వివరాలు తన వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా మౌలాలి పేరును గుర్తించాడు. ఈ మేరకు ఆయనకు అదే న్యాయవాదిని ఆశ్రయించాడు. దీంతో న్యాయవాది.. మౌలాలి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్నాడు. అటు మౌలాలి, ఇటు మొగులయ్య తరఫున కోర్టులో దావా వేశాడు. మౌలాలికి కోర్టు స్టేటస్‌కో ఇచ్చింది. తనకు అనుకూలంగా ఉన్న మొగులయ్యకు చుక్కెదురైందని భావించి, మొగలయ్యను మౌలాలిగా చూపి కోర్టులో వివిధ పత్రాల్లో సంతకాలు చేయించాడు.



శ్రీధర్

మరో న్యాయవాది దావా

ఇదే భూమి సమస్యపై మరో న్యాయవాది గట్టు సురేష్ కోర్టులో దావా వేశాడు. కుచ్చినెర్లలో ఉన్న 34గుంటల వ్యవసాయ భూమిని అప్పటికే వడ్డే రామన్న నుంచి తాను కొనుగోలు చేశానని పేర్కొంటూ స్టేటస్‌కో తీసుకున్నాడు. ఇంకా ఎందరికి స్టేటస్‌కో ఇచ్చిందని ఆరా తీయగా అసలు విషయం బయటపడడంతో తనవద్ద ఉన్న ఆధారాలతో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టును తప్పుదోవ పట్టించారని పేర్కొన్నాడు. ఇక కోర్టులో స్టేటస్‌కో తెచ్చిన సందర్భంగా మొగలయ్య సెల్‌ఫోన్‌లో న్యాయవాది పూజారి శ్రీధర్‌ను అభినందించడంతో పాటు గట్టు సురేష్‌ను అవమానపరిచేలా చేసిన వ్యాఖ్యలను వాట్సాప్ గ్రూప్‌ల్లో పోస్ట్ చేశాడు. దీనిని కూడా సురేష్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పట్టణ పోలీసుల విచారణలో ప్రతివాది.. వాదికి సంబంధించిన కేసు వాదించి మౌలాలికి స్టేటస్‌కో ఇవ్వడం, మొగలయ్యకు స్టేటస్ కో ఇచ్చినట్లు మోసం చేశాడని తేలడంతో న్యాయవాది పూజారి శ్రీధర్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. అలాగే, శనివారం ఆత్మకూర్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

ఇవీ కేసులు

న్యాయవాది శ్రీధర్‌పై 120(బీ), 420, 468, 209, 299, 211, 504, 467 తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. కాగా, ఇదేకేసులో మొత్తంగా ఇప్పటి వరకు 8వేల నకిలీ పాసు పుస్తకాలు కనుగొనగా, 30మందిని అరెస్టు చేశారు. జిల్లా పోలీసులు ఇదే తరహాలో విచారణ దూకుడుగా సాగిస్తే మొత్తం కేసులో ఇంకా ఎందరు బయటకొస్తారో, కేసు ఎన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

కులవృత్తులకు జీవం పోయడమే

కేసీఆర్ ఆశయం

- ప్రతీ పేద విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి
- ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు

మహబూబ్‌నగర్ వ్యవసాయం : కాలానుగుణంగా యాంత్రీకరణతో కులవృత్తులు అంతరించిపోయాయని.. వాటిని ప్రోత్సహించి జీవం పోయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పాలకొండ శివారులోని జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయనతో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వరరెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అతిపురాతన వృత్తుల్లో గాండ్ల కులమొకటని.. చిన్నపుడు గానుగ నూనె వాడేవామని గుర్తుచేశారు. బడుగుల అభ్యున్నతి కోసం చేతనైన సాయం చేస్తానని.. ప్రతీ పేద విద్యార్థి చదువులో ప్రతిభ చాటుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సాయం లేకుండా ఇంటిస్థలాలతో పాటు కల్యాణ మండపం కోసం 6000 గజాల భూమి కొనుగోలు చేయడం అభినందమన్నారు. మరో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ కుల వృత్తుల వారికి బ్యాంకు లింకేజీ లేకుండా త్వరలోనే రుణాలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇద్దరు తమ నియోజకవర్గాల నిధుల నుంచి మండపం నిర్మాణానికి రూ.5లక్షల చొప్పున అందజేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత సంఘం ఆధ్వర్యాన రూపొందించిన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణమోహన్, సంఘం జిల్లా అధ్యక్షుడు భూషణ్‌కుమార్, రవికుమార్, రాములు, చంద్రశేఖర్, భారతి, వీరమణి, అర్చన, విజయ, జయశ్రీ, జెడ్పీటీసీ చంద్రమౌళి, ఎంపీపీ సుకన్య, నారాయణ, బస్వరాజ్ పాల్గొన్నారు.

రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న మల్లు రవి

నవాబుపేట : రైతులకు నెల రోజుల్లోపు పాసు పుస్తకాలు ఇవ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బ్యాంకులపై దాడులు చేసి పుస్తకాలు తీసుకుంటామని చెప్పారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగేళ్లుగా రైతులకు రుణ మాఫీ చేయలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విస్మరించిన ప్రభుత్వం, 24గంటల విద్యుత్ సరఫరా అంటూ ప్రకటనలు చేస్తోందని అన్నారు. ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్‌కు సమాధానం చెప్పలేక మంత్రి లక్ష్మారెడ్డి తన అనుచరులతో అసభ్య పదజాలంతో విమర్శలు చేయిస్తున్నారని అన్నారు. నాయకులు రాంప్రసాద్, రవి, జహీర్ అక్తర్, రాంచందర్, ఖాజా, రాములు, రాజు, విజయభాస్కర్, మల్లేశ్, శ్రీనివాస్, నవాజ్‌రెడ్డి, కుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

సామాజిక సంఘాలన్నీ ఏకం కావాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

చిన్నచింతకుంట(దేవరకద్ర): రాజ్యాధికారం కోసం సామాజికవర్గాల ప్రజలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీ మాస్ ఫోరం మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండల కమిటీ కన్వీనర్‌గా ఎస్.శేఖర్, కోకన్వీనర్‌గా వెంకటేషను ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గులాంగౌస్, చంద్రన్న, విశ్వనాథ్, ఆశన్న, ఎల్ఎం. రాజు, విజయ్, మోహన్, ఎరుకలి వెంకటన్న పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ చరిత్రాత్మకం

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- గద్వాలలో కాంగ్రెస్ గల్లంతు ఖాయం
- జెడ్పీచైర్మన్ బండారి భాస్కర్



మాట్లాడుతున్న బండారి భాస్కర్

గద్వాల అర్బన్ : వ్యవసాయ రంగానికి 24గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని జెడ్పీచైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. ఆదివారం తన స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని విద్యుత్ కోసం రాత్రి వేళల్లో రైతులు తమ పొలాల వద్ద పడిగాపులు కాస్తూ ఇబ్బంది పడేవారని అన్నారు. ఆ దుస్థితి ఇకపై ఉండదని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రైతులు ఆటోస్టార్టర్లు తొలగించుకొని 24గంటల విద్యుత్‌ను వినియోగించుకోవాలని అన్నారు.

అబద్ధమాడుతున్న ఎమ్మెల్యే...

రాష్ట్రంలో ఒక్క యూనిట్ కూడా విద్యుత్ సరఫరా కాలేదంటూ ఎమ్మెల్యే డీకే.అరుణ పచ్చిఅబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. విద్యుత్ ఉత్పత్తి కాకపోతే నిరంతర విద్యుత్ ఎలా సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా ప్రజలకు వివరించడం రాజకీయం ఎలా అవుతుందని ప్రశ్నించారు. కులవృత్తుల బలోపేతం కోసం గొర్రెల పంపిణీ, చెరువుల్లో చేపల పెంపకం వంటివి చేస్తున్నామని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాల కోసం ఎకరాకు రూ.4వేలు వచ్చే ఖరీఫ్ నుంచి అందిస్తున్నామని అన్నారు. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్, హాస్టళ్లలో సన్న బియ్యం తదితర పథకాల అమలుతో రాబోయే కాలంలో ప్రతిపక్షాలకు పుట్టగతులు ఉండవని అన్నారు.

గద్వాలలో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు...

50ఏళ్లుగా గద్వాలలో ఒకే కుటుంబం పాలిస్తుండటంతో అభివృద్ధి ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. పాలకులు గద్వాల అభివృద్ధి మరిచి సొంత అభివృద్ధి చేసుకున్నారని ఆరోపించారు. గద్వాలలో రాజకీయ మార్పు త్వరలోనే రానుందని, దీంతో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవడం ఖాయమని అన్నారు.



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.

75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం

150 తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ఎంపికైన మండలాలు

రూ.653 కోట్లు స్వయం ఉపాధి కల్పనకు కేటాయించిన నిధులు..

రూ.450 కోట్లు ప్రపంచ బ్యాంకు సమకూరుస్తున్న నిధులు

రూ.203 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సిన నిధులు

పట్టాలెక్కని పల్లె ప్రగతి


నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

కేటాయింపులు ఉన్నా..

రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..


హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..

రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్ధంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.



రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజీపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంటలో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.



వెండితెర



నాగర్‌కర్నూల్‌లో

రవి: ఎంసీఏ

రమణ: హలో

రామకృష్ణ: 2 కంట్రీస్

నూతన సంవత్సరం ఏర్పాట్లు

తెలకపల్లి: అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను చేసుకునేందుకు సందడి నెలకొంది. 2018 సంవత్సరానికి మండల ప్రజలు సిద్ధమయ్యారు.మండల కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కలర్ల దుకాణాల వద్ద మహిళలు ముగ్గులు వేసేందుకు వివిధ రకాల రంగులను కొనుగోలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున సంబరాలు చేసేందుకు మండల ప్రజలు సిద్ధమవుతున్నారు.



రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

మిషన్ భగీరథ పనులు ప్రారంభం



కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులు

తెలకపల్లి: మండల కేంద్రంలో మిషన్ భగీరథ పనులు ప్రారంభమయ్యాయి. పశువైద్యశాల వెనక వీధిలో పంచాయతీ, మిషన్ భగీరథ అధికారులు పనులు చేపట్టారు. ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు చేపట్టిన ఈ పథకం పనులు త్వరగా పూర్తి చేసి నీటినందిస్తామని, అన్నికాలనీల్లో ఇంటింటికి పైపు లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అటకెక్కిన కంప్యూటర్ విద్య

- ✦ విద్యాసంవత్సరం ముగుస్తున్నా నేటికి ప్రారంభంకాని వైనం
- ✦ ఆందోళనలో విద్యార్థులు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేటు స్థాయిలో విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పాఠశాలకు కంప్యూటర్లను అందజేసింది. ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా.. గ్రామీణ విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందని ద్రాక్షగానే మిగులుతోంది. 2006లో అందజేసిన కంప్యూటర్ల నిర్వహణ బాధ్యతలను తీసుకున్న సంస్థ శిక్షకులకు జీతాలు ఇవ్వకపోవడంతో ఇది మూన్నాళ్ల ముచ్చటగా ముగిసింది. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచనే చేయకపోవడంతో విద్యార్థులు సాంకేతిక విద్యకు నోచుకోవడంలేదు. మండలంలో పెద్దముద్దునూరు, తూడుకుర్తి, మంతటి, కుమ్మెర, పాఠశాలలతోపాటు జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మెత్తంగా 70 కంప్యూటర్లను పంపిణీ చేశారు. కాగా, వాటి నిర్వహణ ఎవరూ చూడకపోవడంతో ప్రస్తుతం అన్ని మూలనపడ్డాయి. అయితే ఉపాధ్యాయులు చొరవచూపి వాటిని అందుబాటులోకి తీసుకువస్తే విద్యార్థులకు కొంత మేలు చేకూరుతుందని పలువురు కోరుతున్నారు.



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు

మూలన పడిన కంప్యూటర్లు

విద్యార్థుల సౌకర్యార్థం ఒక్కో కంప్యూటర్‌కు రూ.60వేల వరకు వెచ్చించి ఏర్పాటు చేశారు. వీటికి కరెంటు లేని సందర్భంలో నడిచేందుకు వీలుగా జనరేటర్లను కూడా ఏర్పాటు చేశారు. వీటి విలువ దాదాపు ఒక్కో దానికి రూ.20 వేలు పైనే ఉంటుంది. అయినా ఇవేవి అందుబాటులో లేకపోవడం విశేషం. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి చిన్నారుల భవిషత్‌ను దృష్టిలో ఉంచు కుని చేసిన ఫలితం నిర్వీర్యం అయ్యింది.

వినియోగంలోకి తేవాలి



పుస్తకంలోని పాఠ్యాంశంతోపాటు మాకు ప్రస్తుతం కంప్యూటర్ విద్య అత్యవసరం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కంప్యూటర్లను వినియోగంలోకి తీపుకువచ్చి కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తేవాలి.

– అనిత, జెడ్పీహెచ్‌ఎస్ బాలికలు, నాగర్‌కర్నూల్

ఆపరేటర్లు లేక మూలకు..



విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలంటే ప్రస్తుతం కంప్యూటర్ ఆపరేట్లు అందుబాటులో లేరు. అయినా వాటిని నిర్వాహన బాధ్యత ఇప్పటికీ ఎవ్వరికీ ఇవ్వలేదు. అందులో పాతవర్షన్ ఉండడంతో అవి ఆన్ చేసినా ఫలితంలేదు. పై అధికారులకు నివేదికలు పంపాం. పైనుంచి వచ్చిన ఆదేశానుసారం తిరిగి వినియోగంలోకి తీసుకువస్తాం.

– జయశ్రీ, ఎంఈఓ

క్లాస్‌మేట్ క్లబ్ నూతన కార్యవర్గం



క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న జిల్లా సభ్యులు

కందనూలు: క్లాస్‌మేట్ క్లబ్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు విశ్వనాథం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకన్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా నర్బిని దత్తాత్రేయులు, ప్రధాన కార్యదర్శిగా నిడిదొడ్డి రాజేష్, కోశాధికారిగా మహేందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి సి.ప్రమోద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్, కార్యదర్శి అనంతస్వామి, రాజయ్య, రాజశేఖర్, కిషన్‌రావు, హకీం విశ్వప్రసాద్, పోల శ్రీనివాసులు, నిరంజన్, అబ్దుల్లాఖాన్, బాలస్వామి, ఫసిద్దీన్, ప్రసాద్, రామ్మోహన్, బాలాజీ, బాదం పరమేష్, గంధం ప్రసాద్, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులు రాణించాలి



విశ్వకర్మకు పూజలు చేస్తున్న నాయకులు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి అన్నిరంగాలలో రాణించాలని ఆ శాఖ మండల గౌరవ అధ్యక్షుడు బి.వీరాచారి, అనంత రాములు, జంగాచారి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయ ఆవరణలో విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని విశ్వబ్రాహ్మణులంతా ఏకమై సమస్యల పరిష్కారంలో ఐక్యంగా ఉండి ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. కృష్ణమాచారి, భాస్కరాచారి, విష్ణుమూర్తి, సురేష్, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్ రావును కలిసిన టీఆర్‌ఎస్ నాయకులు

తిమ్మాజిపేట: మండల ప్రజాప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావును హైద్రాబాద్‌లో ఆయన స్వగృహంలో కలిశారు. ఇటీవల ఎమ్మెల్యేతోపాటు పాదయాత్రలో పాల్గొన్న టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ సువర్ణ, సర్పంచ్ కవిత, వేణుగోపాల్‌గౌడ్, వెంకటస్వామి, తారాసింగ్, హుస్సేని మంత్రిని కలిశారు. కేఎల్‌ఐ సాగునీటితో తిమ్మాజిపేటలోని మూడు గ్రామాలకు లబ్ధి చేకూరిందని, పాలమూరు–రంగారెడ్డిని పూర్తిచేస్తే తిమ్మాజిపేట మండలం సస్యశ్యామలం అవుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాలేశ్వరంలా వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.

తెలకపల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లోని కేఎల్ కాల్వల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ నరేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హన్మంతురావు భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును హైద్రాబాద్‌లో ఆదివారం కలిశారు. లక్నారంలో కేఎల్‌ఐ కాల్వలపై బ్రిడ్జి నిర్మాణం, గౌరెడ్డిపల్లిలో పిల్ల కాల్వలు, పెద్దూరులో బ్రిడ్జి నిర్మాణం, అన్ని కేఎల్‌ఐ కాల్వల వెంట రైతులకు సౌకర్యార్థంగా ఉండాలని పిల్ల కాల్వలు, బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని, తెలకపల్లి మార్కెట్ యార్డును విస్తరించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, జక్కా రఘునందన్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపీటీసీ బంగారయ్య, మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన ఏఎస్ఐకి ఘన సన్మానం

నాగర్‌కర్నూల్ క్రైం: వెల్దండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ జి. రాజయ్యని ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ జోగుల చెన్నయ్య పుష్పగుచ్చం ఇచ్చి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క పోలీసు అధికారికి తప్పదని, పదవిలో ఉన్నన్ని రోజులు ఎంత నిజాయితీగా ఉన్నామన్నదే మిగిలిన జీవితంలో తృప్తినిస్తుందన్నారు. రాజయ్య శేశ జీవితం సుఖ సంతోశాలు, ఆయురారోత్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వ వాహనంలో తన స్వగృహానికి పంపారు. కార్యక్రమంలో ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, పురుషోత్తం, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు గునవర్ధన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



రాజయ్యను సన్మానిస్తున్న ఏఎస్పీ జోగుల చెన్నయ్య

జాతీయ, అంతర్జాతీయ అవార్డు గ్రహీతలకు సన్మానం



ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు

కందనూలు: జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పలు ఫొటో కాంపిటీషన్‌లలో అవార్డులు సాధించిన జిల్లా ఫొటోగ్రాఫర్లు నవీన రమేష్, శ్రీ మితరాజులను ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాల్‌రాజు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ వృత్తి ఎంతో విలువైందని చెప్పారు. రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల కార్యదర్శి రావర్తి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫొటోగ్రాఫర్ల అభివృద్ధి కృషి చేయాలని తెలిపారు. వ్యాపార రుణాలు, డబుల్ బెడ్‌రూం, ఉచిత బస్‌సౌకర్యం కల్పించి ఆదుకోవాలని చెప్పారు. అంతకుముందు తెలంగాణ ఫొటోగ్రాఫర్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మధు, శ్రీనివాస్, నేతాజిగౌడ్, చంద్రమౌళి, కట్టశ్రీను, వెంకట్ పాల్గొన్నారు.

More transpiration leads more rainfall



Sura Satyanarayana

10th Class Special

Biology (EM)

TRANSPORTATION THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions would you suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అల్యూషియన్ ద్వీపాలు
బి) కాకసస్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అక్కైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హోనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ప్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ప్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం

గతంలో వచ్చిన ప్రశ్నలు


1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ప్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి	2) డి	3) బి	4) బి	5) ఎ



అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?


గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందిం చారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటు లోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరి కరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అన డంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదా పుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.




సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిర మిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందు లోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



త్రికోణాలు: 28

పేదలను ఆదరించాలి

రెడ్డి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న కసిరెడ్డి తదితరులు

వెల్దండ (కల్వకుర్తి): రెడ్డి సేవా సమితి రెడ్డి కులస్తుల పేదలకు, ఇతర కులాలకు చెందిన పేదలను ఆదరించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తోడేటి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్‌లో రెడ్డి సేవా సమితి 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కసిరెడ్డి మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతి కుల సంఘాలకు న్యాయం చేస్తుందన్నారు. రెడ్డి కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రెడ్డి కులస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేద రెడ్డి కులస్తులందరికి కల్యాణలక్ష్మి పథకం వర్తించేలా కృషి చేస్తానన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడంతో ఎక్కువగా రెడ్డి కుస్తులకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు మోహన్‌రెడ్డి, కేశవరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి, రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రెడ్డి సేవా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాంరెడ్డి, కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ విజాrరెడ్డి, జాగృతి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, జిల్లా గౌరవాధ్యక్షుడు నారాయణరెడ్డి, పావని, విజయలక్ష్మి, యాదగిరిరెడ్డి, ఆయా గ్రామాల రెడ్డి కుల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలపై ఆరా

కల్వకుర్తి రూరల్: కేఎల్‌ఐలో భాగంగా 160 కి.మీ. వరకు కృష్ణానీటిని వదిలారు. ఆ నీటిపై ఆధారపడి కల్వకుర్తి ప్రాంతంలో దాదాపు 10వేల ఎకరాలకు పైగా వేరుశనగ, వరి పంటలను రైతులు సాగుచేశారు. ప్రస్తుతం కేఎల్‌ఐ కాల్వలో నీరు అంతంత మాత్రంగానే రావడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ విషయమై 'సాక్షి' ఎమ్మెల్సీ కసిరెడ్డి దృష్టికి ఆదివారం తీసుకెళ్లగా స్పందించిన ఆయన ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ ఖగేందర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతులు పంటలు సాగుచేసిన విషయంతోపాటు మంత్రులు మార్చి 31 వరకు నీటిని అందిస్తామని ఇచ్చిన హామీని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వేరుశనగ ఊడలు పడుతున్న సమయంలో నీరు అత్యవసరమని కాల్వలపై ఆధారపడి సాగుచేసిన వేరుశనగకు ఇబ్బంది రాకుండా వెంటనే నీటి విడుదల చేసి రైతుల పంటలు కాపాడాలని ఆదేశించారు.

శనేశ్వర ఆలయంలో ఏఎస్పీ పూజలు


తైలాభిషేకం చేస్తున్న ఏఎస్పీ

బిజినేపల్లి రూరల్: మండలంలోని నందివడ్డెమాన్ గ్రామంలో ఉన్న శనేశ్వర ఆలయంలో ఆదివారం నాగర్‌కర్నూల్ ఏఎస్పీ జోగుల చెన్నయ్య ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు, దేవాదాయ శాఖ సభ్యులు పూర్ణకుంభంతో అదనపు ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం ఏఎస్పీ నందీశ్వరుని ఉన్న శనేశ్వరునికి తైలాభిషేకం చేశారు. అక్కడి నుంచి శివాలయంలో శివలింగానికి ప్రత్యేక అభిషేకం, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ 2017 ముగిసిందని, సోమవారం నుంచి కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న మనం శాంతియుతంగా, కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు, పూజారులు ఆయనకు సన్మానం చేశారు. ఆయన వెంట బిజినేపల్లి ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

వ్యవసాయానికి ప్రాధాన్యం : ఎమ్మెల్యే గువ్వల

బల్మూర్ (అచ్చంపేట): రైతును రాజు చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని కొండనాగుల సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాలు చేసిన ప్రభుత్వ మద్దతు ధర కంది కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సింగిల్ విండో ద్వారా మధ్య దళారీ వ్యవస్థకు తావు లేకుండా జిల్లాలోనే అగ్రగామిగా ప్రభుత్వ మద్దతు ధర మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేసి 989 మంది రైతుల నుంచి 55 వేల క్వింటాళ్ల మొక్కజొన్నలు కొనుగోలు చేసి సుమారు రూ.8 కోట్లు పూర్తిస్థాయిలో రైతులకు చెల్లించామన్నారు. కందికి ప్రభుత్వ మద్దతు ధర రూ.5,450 ప్రకారం నిర్ణయించి కొనుగోలు ప్రారంభించిందని, త్వరలోనే నియోజకవర్గంలోని ఉప్పునుంతల, అచ్చంపేటలో కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీఓ శ్రీరాం, హాకా మేనేజర్ గోవర్ధన్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రమోహన్, ఎంపీపీ కరుణాకర్ రావు, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మానాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సీఈఓ రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు సాలెమ్మ, బాలస్వామి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ముక్కారెడ్డి, గోపాల్‌నాయక్, విండో వైస్ చైర్మన్ భూషన్న, నాయకులు సుదర్శన్‌రావు, వెంకటయ్య, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యావలంటీర్లు విధుల్లో చేరాలి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలోని ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు తాత్కాలికంగా విద్యా వలంటీర్లను నియమించగా ఎంపికైన వారు ఈ నెల 2 నుంచి విధుల్లో చేరాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో 631 మందిని నియమించుకోగా రాష్ట్ర ప్రభుత్వం టీఆర్టీని ప్రకటించడంతో 327 మంది రాజీనామా చేశారు. అయితే ప్రస్తుతం విద్యా సంవత్సరం పూర్తయ్యే దశలో ఉండడంతో విద్యార్థుల కోసం వారి స్థానంలో నూతనంగా నియమించుకున్నామన్నారు.

4న మహనీయుల బహిరంగ సభ

కొల్లాపూర్ రూరల్: ఈ నెల 4న కొల్లాపూర్‌లో జరిగే మహనీయుల బహిరంగ సభను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలతోపాటు ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాల నాయకులు జయప్రదం చేయాలని నవ నిర్మాణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్‌గుప్తా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకుని మహనీయుల బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సభకు రాజకీయ జేఏసీ కన్వీనర్ కోదండరాం హాజరవుతున్నారన్నారు. స్థానిక మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సభకు ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్, రాముడు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు


మాట్లాడుతున్న వర్ధం పర్వతాలు

నాగర్‌కర్నూల్ రూరల్: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలక పార్టీలు విఫలం చెందాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు విమర్శించారు. ఆదివారం సీపీఎం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం రామయ్య అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం కుంటుపడిందని, నాటికి 93 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు అన్ని రంగాలకు దూరంగా ఉన్నారని, ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాలు రాష్ట్రాన్ని ఏలుతూ.. బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో సామాజిక న్యాయం సాధించేందుకు సీపీఎం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగానే తెలంగాణ బహుజన వామపక్ష ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో నగర పంచాయతీ పన్నులు వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ పనుల విషయంలో చూపడం లేదన్నారు. అందరూ సంఘటితమైతేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఆర్.శ్రీనివాసులు, గీత, నాయకులు యాదయ్య, మోహన్, నాగమణి, లింగమ్మ, నర్సింహ, సత్యం, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కాల్వలను పూర్తిచేసి నీళ్లందిస్తాం


రైతులతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

బిజినేపల్లి రూరల్: ఆయా గ్రామాల్లో పెండింగ్ కాల్వలను సకాలంలో పూర్తిచేసి ప్రతి రైతు పంట పొలాలకు నీరందిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లట్టుపల్లి, మంగనూర్ గ్రామాల్లో ఉన్న కాల్వల వెంట ఆయన పనులను పరిశీలించారు. చాలా ఏళ్ల నుంచి అన్ని గ్రామాలకు నీరందుతున్నా లట్టుపల్లి, మంగనూర్ గ్రామాలకు పనులు పూర్తి చేయకపోవడంతో చెరువులు నిండలేదని, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులతో మాట్లాడుతూ 60 ఏళ్ల రైతుల కల ఇప్పుడు నెరవేరిందని, బీడు భూములుగా ఉన్న పల్లెల్లో చెరువులు, కుంటలు నిండి పంటలు సస్యశ్యామలంగా, పచ్చదనంతో రైతులు ఆనందంతో ఉన్నారన్నారు. లట్టుపల్లి, మంగనూర్ గ్రామాల మధ్య ప్రత్యేక లిఫ్ట్ ఏర్పాటు చేసి ఘనపూర్ మండలానికి మరో కాల్వ ద్వారా నీటిని అందిస్తామన్నారు. సకాలంలో కాల్వ పూర్తయ్యేందుకు అధికారులకు సూచించానని, త్వరలోనే పనులు చేస్తారని, రైతులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో లట్టుపల్లి సర్పంచ్ హర్యా, నాయకులు గోవింద్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

6లోగా క్రీడాకారులు రిపోర్టు చేయాలి

కందనూలు: ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే నాలుగో తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా తరపున పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 6వ తేదీలోగా బిజినేపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో రిపోర్టు చేయాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ప్రధాన కార్యదర్శి స్వాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–10, 12, 14 ఏళ్లలోపు విభాగాల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వయస్సుకు సంబంధించిన జనన ధ్రువీకరణ పత్రాన్ని స్థానిక తహసీల్దార్‌చే తీసుకుని, నాలుగు పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో కోచులు పరశురాములు, శ్రీనివాస్‌యాదవ్‌లకు రిపోర్టు చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు సెల్ 9490451830, 8106583110, 9666502749 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఎంపికైన క్రీడాకారులు..

అండర్–10 బాలుర విభాగంలో ఎం.ఈశ్వర్ (మార్చాల), ఎం.రాఘవేందర్ (అచ్చంపేట), ఎస్.గణేష్ (అచ్చంపేట), పి.సాయిరాం (మార్చాల), అండర్–10 బాలికల విభాగంలో ఎస్.అఖిల (అచ్చంపేట), కె.సింధూజ (కల్వకుర్తి), అండర్–12 విభాగంలో ఈ.లక్ష్మీప్రసన్న, జి.శివ (కల్వకుర్తి), ఆర్.దినేష్‌కుమార్ (పెద్దకొత్తపల్లి), డి.ప్రవళిక (వెల్దండ), పి.అజయ్ (పదర), జి.అశోక్ (అచ్చంపేట), కె.లావణ్య, కె.అశ్విని, ఎం.మహేష్, ఎండీ సాజిద్ (మార్చాల), అండర్–14 విభాగంలో ఆర్.సరస్వతి (పదర), వి.శివ (అచ్చంపేట), ఎ.సుకన్య (పెద్దకొత్తపల్లి), బాలకృష్ణ (లింగాల), జి.సాయికిరణ్, ఎస్.వాసవి, కె.శివకుమార్ (మార్చాల) ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు.

ఇళ్ల మధ్యలో మురుగు



అచ్చంపేట రూరల్: పట్టణంలోని జూబ్లీనగర్ కాలనీలో ఇళ్ల మధ్యలోనే మురుగు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. పలుమార్లు కాలనీవాసులు నగరపంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. స్వచ్ఛ తెలంగాణ అంటూ ప్రచారాలు చేస్తున్నా ఇళ్ల మధ్యలో ఉన్న కంపచెట్లు, మురుగును తొలగించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగును తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

స్వచ్ఛతే లక్ష్యం

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అధికారుల నిమగ్నం
- ఇంటింటికీ బుట్టల పంపిణీ
- తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

అచ్చంపేట రూరల్: పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చడంలో పౌరులను భాగస్వాములను చేయడం, స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో మెరుగైన ర్యాంకు సాధించడమే లక్ష్యంగా నగరపంచాయతీ అధికారులు ప్రచారానికి రంగం సిద్ధం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇంటిలోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జనవరి 4నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. నగరపంచాయతీ అధికారులు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా..

పట్టణంలోని పలు కాలనీల్లో సేకరించిన తడి, పొడి చెత్తను వేర్వేరుగా నగరపంచాయతీ సిబ్బంది సేకరిస్తారు. వలపట్ల కాలనీ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయనున్నారు. కాలనీలో సేకరించిన తడి, పొడి చెత్తను రిక్షాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తారు.



చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం(ఫైల్)

చెత్తకుండీల ఏర్పాటు

పట్టణంలోని ప్రధాన రహదారి గుండా చెత్తను వేయకుండా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించనున్నారు. దుకాణాల ఎదుట చెత్త పడితే ఆ దుకాణ యజమానికి రూ. 5వేల జరిమాన విధించనున్నారు. ప్రతి దుకాణ దారుడు దుకాణం బోర్డుపై తప్పని సరిగా ఫోన్ నంబర్ రాసేలా ఏర్పాటు చేయనున్నారు. పట్టణంలోని ఐదు ప్రధాన కూడళ్లలో చెత్తకుండీలను 500 మీటర్ల దూరాన ఏర్పాటు చేయనున్నారు. కొత్త బస్టాండ్, లక్ష్మి థియేటర్ ఎదుట, ఆస్పత్రి, నెహ్రూ చౌరస్తా, పాత బజార్ వద్ద చెత్త కుండీలను ఏర్పాటు చేయనున్నారు.

చెత్త బుట్టల పంపిణీ

ఇంటిలోని చెత్తను బయట పడవేయకుండా రిక్షాలు వచ్చే వరకు బుట్టలలో చెత్తను ఉంచేలా ఇంటింటికి ఉచితంగా నగరపంచాయతీ అధికారులు చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్నారు. పట్టణంలోని అన్ని కాలనీలో ఉన్న ఇళ్లకు సుమారు 20వేల చెత్త బుట్టలను పంపిణీ చేయనున్నారు.

అవగాహన కల్పిస్తాం...



పట్టణంలోని ప్రజలకు మైకు ద్వారా ప్రతి కాలనీలో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తాం. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన వల్ల కలిగే అనర్థాలను వివరిస్తాం. పారిశుద్ధ్య నిర్వహణకు తోడ్పాటునందించే కార్మికులను గౌరవించుకోవడం మన బాధ్యత. ఎమ్మెల్యే బాలరాజు సహకారంతో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంను విజయవంతం చేస్తాం.

–నాయిని వెంకటస్వామి, నగరపంచాయతీ కమిషనర్, అచ్చంపేట

న్యూస్ బాక్స్

మహిళలకు న్యాయం చేయాలి



మాట్లాడుతున్న శివాజీ

అచ్చంపేట రూరల్: మహిళలకు న్యాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏ బిల్లు ప్రవేశపెట్టినా శివసేన స్వాగతిస్తుందని భారతీయ విద్యార్థి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింకారు శివాజీ అన్నారు. ఆదివారం అచ్చంపేటలో బీవీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ విషయంలో పార్లమెంట్‌లో 18 మంది శివసేన ఎంపీలు ఓట్లు వేశారని తెలిపారు. ట్రిపుల్ తలాక్ రద్దు నిర్ణయాన్ని ఎంతో మంది స్వాగతిస్తున్నారన్నారు. ట్రిపుల్ తలాక్ చెప్పి ముస్లిం మహిళల జీవితాలను నాశనం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీవీఎస్ నాయకులు అజయ్, విష్ణు, మారుతి, సిజ్జు, అరుణ్, గౌస్‌పాష, సాయి, శ్రీనాథ్, అంజన్‌రెడ్డి, శివ, బాలకృష్ణ పాల్గొన్నారు.

సావిత్రీబాయి జీవితం మహిళకు ఆదర్శం

అచ్చంపేట: సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి జీవితం భావితరాల మహిళలకు ఆదర్శమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంఎం గౌడు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 3న ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించి నిర్వహించాలని కోరారు. ఆమె ఆదర్శమూర్తి రచయిత్రి, సామాజిక కార్యకర్త దేశంలో మొదటి మహిళ టీచర్‌గా హక్కుల ఉద్యమకారిణి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండికారి బాలజీ, షేక్‌ఉస్సేన్, కాశన్నయాదవ్, గౌరీశంకర్, పెబెట్టి నిరంజన్, శేఖర్, ఎండీ మహబుబ్‌అలీ, నర్సింహగౌడ్, లక్ష్మణ్, శ్రీనివాసులు, అనిల్, బాలకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: మదర్ థెరిస్సా సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. ఆదివారం మండలంలోని బొల్గట్‌పల్లి స్టేజీ సమీపంలో ఉన్న లెనిటీ ఫౌండేషన్ వృద్ధాశ్రమం ఎదుట ఏర్పాటు చేసిన మదర్‌థెరిస్సా విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలన్నారు. లెనిటీ ఫౌండేషన్ నిర్వాహకుడు ఖదీర్ ఎంతో మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించి సేవలు చేస్తున్నారని అభినందించారు. కాంగ్రెస్ నాయకులు కపిలవాయి శేఖర్, రామనాథం, ఛత్రునాయక్, మల్లిఖార్జున్, సుధాకర్, శోభ, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యారంగానికి వ్యతిరేకంగా ఉద్యమం



నివాళులర్పిస్తున్న నాయకులు

అచ్చంపేట: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను విస్మరిస్తుందని, ప్రైవేట్ విద్యారంగానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్థం సైదులు అన్నారు. ఆదివారం అచ్చంపేట ఎస్ఎఫ్ఐ కార్యాలయంపై స్వాతంత్ర్యం ప్రజాస్వామ్య సోషల్ జెండాను ఎగురవేశారు. అనంతరం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడతూ 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో విద్యారంగం అభివృద్ధి చేస్తున్నామని గొప్పగా పలికే ప్రభుత్వ పాలకులు నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శివనాయక్, శివయాదవ్, వంశీ, రవినాయక్, రియాజ్, రవి, సేవ్యానాయక్, రాజు, సీతారాం, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బీమా గడువు పొడిగించాలి



అచ్చంపేట రూరల్: ప్రభుత్వం పంటల బీమా కోసం ఇచ్చిన గడువును పెంచాలి. డిసెంబర్ 31వరకు ఇవ్వడంతో క్రిస్మస్ సెలవులు ఉండడంతో చాలా మంది రైతులు మీ సేవా కేంద్రాల్లో వివరాలను నమోదు చేయలేదు. అధికారులు గడువును పొడిగించాలి.

– పదిర యాదయ్య, రైతు, గోదల్

డిగ్రీ ఫీజులు తగ్గించాలి



అచ్చంపేట రూరల్: ప్రభుత్వం పెంచిన డిగ్రీ ఫీజులను తగ్గించాలి. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఫీజులు కట్టలేకపోతున్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నారు. – శ్రీనాథ్, డిగ్రీ విద్యార్థి, అచ్చంపేట

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
సోమవారం | జనవరి | 1 | 2018
మన అచ్చంపేట
12



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం: ఎంసీఏ
సత్యలక్ష్మి: హలో
లక్ష్మి: ఇఈ

కోటి ఆశలతో..

- కొత్త ఏడాదికి స్వాగతం
- శుభాకాంక్షలు చెప్పుకున్న యువత

అచ్చంపేట/అచ్చంపేట రూరల్: కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు యువత, విద్యార్థులు, ప్రజలు సిద్ధమయ్యారు. ఆదివారం రాత్రి పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పి యువత సంబరాలు చేశారు. పలు కాలనీలు, వీధుల్లో రాత్రి 12గంటల తర్వాత కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరు చెప్పుకున్నారు. కాగా పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రధాన రహదారిపై, చౌరస్తాలలో తనిఖీలు చేశారు. డ్రంక్‌అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కాగా ఈ ఏడాది గ్రీటింగ్ కార్డులు కనుమరుగయ్యాయి. కేవలం రంగుల దుకాణాలు మాత్రమే వెలిశాయి. నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడానికి పట్టణవాసులు పలు బేకరీలలో తయారు చేసిన కేక్‌లను విక్రయించారు. దీంతో కేక్‌లకు భలే గిరాకీ పెరిగింది. పోటీ పడి బేకరీ యాజమానులు నూతన సంవత్సర కేకులను షోకులుగా తయారు చేశారు. కిలో కేక్‌కు రూ. 200 నుంచి రూ. 250 వరకు విక్రయించారు.

చర్చిల్లో ప్రార్థనలు

దోమలపెంట: నూతన సంవత్సరం పురస్కరించుకుని దోమలపెంట ప్రాంతంలోని చర్చిలలో ఆదివారం రాత్రి 10.30నుంచి రాత్రి ఒంటి గంట వరకు ప్రత్యేక ప్రార్దనలు చేశారు. క్రైస్తవులు కుటుంబ సమేతంగా ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి పాస్టర్ ఆశీర్వాదం నూతన సంవత్సరంలో అందరు బాగుండాలని సందేశం ఇచ్చారు.



అచ్చంపేటలో కేక్‌లు కొనుగోలు చేస్తున్న యువత



రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు



కేక్‌కట్ చేస్తున్న చిన్నారులు

Zone Guide

3న క్రీడాకారుల ఎంపిక

లింగాల: డానియల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారుల ఎంపిక జనవరి 3న లింగాలలో అండర్–19లో లీగ్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల క్రీడా మైదానంలో జరిగే ఈపోటీల్లో 13 నుంచి 19ఏళ్ల వయస్సు క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని ఆయన తెలిపారు. లీగ్ మ్యాచ్‌లో పాల్గొనే వారు రెండు ఫొటోలు, ఆధార్ జిరాక్స్, కిట్ బ్యాగులు, వైట్ డ్రెస్సు, షూ వెంట తీసుకరావాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు 7286967764, 9440712112 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు అంబట్‌పల్లిలో ముగ్గుల పోటీలు

లింగాల: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలోని అంబట్‌పల్లి ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గ్రామ రైతు సమస్వయ సమితి అధ్యక్షుడు నారాయణగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలు, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సత్ఫలితాలిస్తున్న ‘స్వచ్ఛభారత్’ రిక్షాలు



చెత్త సేకరిస్తున్న రిక్షా కార్మికుడు

ఉప్పునుంతల: స్వచ్ఛ భారత్ ద్వారా గ్రామ పంచాయతీలకు అందజేసిన రిక్షాలు పరిశుభ్రతలో మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఉప్పునుంతల గ్రామ పంచాయతీకి రెండు రిక్షాలు వచ్చాయి. కొన్ని రోజుల పాటు వినియోగంలోలేని వాటిని నెలరోజులుగా సర్పంచ్ సీహెచ్ యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ప్రణాళిక ప్రకారం వాటిని వాడుకుంటున్నారు. రిక్షాలను తోలడానికి ఇద్దరిని నియమించారు. పట్టణాల్లో కొనసాగుతున్నట్లు రిక్షాలు ఉదయం 10గంటల వరకు ప్రతి వీధి తిరుగుతున్నాయి. ఇళ్ల నుంచి వ్యర్థ పదార్థాలు, కుళ్లు తదితర వస్తువులను సేకరిస్తున్నారు. వాటిని గ్రామానికి దూరంగా తరలించి రోడ్డు పక్కన గోతుల్లో వేస్తున్నారు. విజిల్ వేయగానే చెత్త రిక్షాలు వచ్చాయనే ఆలోచన జనంలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ రిక్షాల వాడకం తర్వాత ఇళ్ల ముందు, వీధుల్లో చెత్త కన్పించడంలేదు. వ్యర్థ పదార్థాలు వీధుల్లో, డ్రెయినేజీల్లో వేయరాదని గ్రామ పంచాయతీ వారు ప్రజలకు సూచిస్తున్నారు. చెత్త సేకరణ విషయంలో గ్రామ పంచాయతీ వారిని గ్రామస్థులు అభినందిస్తున్నారు.

ఇసుక లారీ పట్టివేత

ఉప్పునుంతల: చింతపల్లి శివారులో అక్రమంగా డంపు చేసిన ఇసుకను తరలిస్తున్న లారీని ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ మోహన్ తెలిపారు. గతంలో ఇచ్చిన అనుమతి పత్రంపై వైట్నర్‌తో దిద్ది ఇసుకను తరలిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విషయమై డీఎస్పీ, సీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

విద్యా వలంటీర్లను నియమించాలి

అమ్రాబాద్: అమ్రాబాద్, పదర మండలాల్లో ఉపాధ్యాయ ఖాళీలతో విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతుందని సీపీఐ డివిజన్ కార్యదర్శి పెర్ముల గోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల స్థానంలో విద్యావలంటీర్లను నియమించిన వారిలో కొందరు ఉన్నత చదువుల కోసం వెళ్లారని తెలిపారు. దీంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని అధికారులు స్పందించి విద్యావలంటీర్లను నియమించాలని కోరారు.

డాక్టర్ అనురాధ జన్మదిన వేడుకలు

అచ్చంపేట రూరల్: అమ్రాబాద్ జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ జన్మదిన వేడుకలను ఆదివారం అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి అనురాధ కేక్ కట్ చేశారు. అలాగే వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలను వంశీకృష్ణ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామనాథం, శేఖర్, ఛత్రునాయక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



అనురాధకు కేక్ తినిపిస్తున్న వంశీకృష్ణ

విజ్ఞాన యాత్రకు తరలిన విద్యార్థులు



కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

లింగాల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 120 మంది విజ్ఞాన యాత్రకు బయలు దేరారు. ఆదివారం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యాత్రలో విద్యార్థులకు విజ్ఞానానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు హెచ్‌ఎం చెన్నయ్య అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గౌడు, మంతటి శ్రీనివాసులు, వెంకట్‌రాజు, అరవిందు, నిరంజన్, పీడీ పాండు పాల్గొన్నారు.

ఉద్యోగికి విరమణ తప్పదు

అచ్చంపేట రూరల్: ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన రాములును ఆదివారం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఘనంగా సన్మానించారు. ప్రతి ఉద్యోగి ఉద్యోగరీత్యా ప్రజలకు సేవలు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు సిర్సనగండ్ల రమేష్‌రావు, లింగం, రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



రాములును సన్మానిస్తున్న ఎమ్మెల్యే గువ్వల

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

అచ్చంపేట రూరల్: పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, పీఆర్‌టీయూ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు పీఆర్‌టీయూ నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకరావాలని ఎమ్మెల్యేను కోరారు. విడతల వారీగా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించే లా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు బీచ్యనాయక్, శ్రీనివాస్‌గౌడ్, మోతిలాల్, మల్లిఖార్జున్, పురుషోత్తం, శ్రీనివాసులు, శ్రీధర్, వెంకటాచారి, గణేష్, రాజశేఖర్‌రావు, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వార్డు అభివృద్ధి కృషి

మనోహర్‌ప్రసాద్, కౌన్సిలర్, 14వ వార్డు

(అంశం: ప్రజలకు అందిస్తున్న సేవలు)



అచ్చంపేట రూరల్: ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం సహకారంతో పట్టణంలోని 14వ వార్డును అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ మనోహర్‌ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన ‘సాక్షి’కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను వెల్లడించారు.

ప్రశ్న: వార్డులో ఎలాంటి సౌకర్యాలు కల్పించనున్నారు.?

జవాబు: వార్డులో ప్రజల కోరిక మేరకు వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: 14వ ఆర్థిక నిధులు ఎన్ని మంజూరయ్యాయి.?

జవాబు: 14వ ఆర్థిక నిధులు రూ. 4లక్షలు, ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి రూ. 4లక్షలు వార్డుకు మంజూరయ్యాయి.

ప్రశ్న: ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.?

జవాబు: రూ.8లక్షల నిధులతో అవసరం ఉన్న చోట డ్రెయినేజీలు నిర్మించనున్నాం. మలి విడతలో సీసీ రోడ్లు నిర్మిస్తాం.

ప్రశ్న: వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు.

జవాబు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాలనీవాసులతో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తాం.



నిరుపయోగంగా ట్యాంకు



కొల్లాపూర్‌రూరల్:మండలంలోని గేమ్యానాయక్ తండాలో వాటర్ ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ట్యాంకుకు పైపులైన్ ఏర్పాటు చేశారు కానీ నీటి సరఫరా చేయట్లేదు. పంచాయతీ అధికారులు స్పందించి ట్యాంకుకు నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

ఎస్‌ఎఫ్‌ఐ జెండా ఆవిష్కరణ

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని కుడికిళ్లలో ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని మండల కార్యదర్శి శేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ జెండాను మండల ఉపాధ్యక్షుడు హరికృష్ణ ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో 1970 డిసెంబర్ 29, 30, 31 తేదీలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భవించిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, రమేష్, ఉమేష్, నర్సింహ్మ, నందు, తదితర నాయకులు పాల్గొన్నారు.



కుడికిళ్లలో జెండా ఎగరవేస్తున్న హరికృష్ణ

ఎస్టీ జాబితాలో చేర్చాలి

కొల్లాపూర్: వాల్మీకీ బోయలను ఎస్టీల్లో చేర్చొద్దంటూ కొందరు గిరిజన నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు సమర్థనీయం కాదని కొల్లాపూర్ మండల వాల్మీకి సంఘం నాయకులు అన్నారు. ఆదివారం వారు కొల్లాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో బోయలు ఎస్టీ జాబితాలో ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు జిల్లాల్లో బోయలను ఎస్టీలుగానే పరిగణిస్తున్నారన్నారు. బోయ కులస్తుల గోత్రాలు, ఎరుకల, చెంచు కులస్తుల గోత్రాలు ఒకే మాదిరిగా ఉంటాయన్నారు. ఎస్టీల రిజర్వేషన్ల ద్వారా ఏకపక్షంగా లబ్ధిపొందుతున్న ఓ వర్గం నాయకులు బోయలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించవద్దంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని వారు సూచించారు. బోయలు సంఘటితంగా రిజర్వేషన్ల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో కుడికిళ్ల ఎంపీటీసీ బందని శంకర్, నాయకులు కుబేరుడు, సురేష్, ధర్మయ్య, బయ్యన్న, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీ జాబితాలో చేర్చాలని నినాదాలు చేస్తున్న వాల్మీకీ బోయలు

న్యూస్ బాక్స్

కల్తీకల్లు విక్రయాలు అరికట్టాలి

కొల్లాపూర్: పట్టణంలో కల్తీ కల్లు విక్రయాలను అరికట్టాలని కోరుతూ టీవీఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌యాదవ్ ఎక్సైజ్ అధికారులను కోరారు. ఈమేరకు ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొల్లాపూర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో కల్తీకల్లు విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఎక్సైజ్ అధికారులు కల్తీకల్లు విక్రయాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలోకృష్ణయాదవ్ తదితరులు ఉన్నారు.

సోమశిలలో సీనియర్ సివిల్‌జడ్జి పూజలు

కొల్లాపూర్: మండలంలోని సోమశిలలో లలితాంబికా సోమేశ్వరాలయాన్ని నాగర్‌కర్నూల్ సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ఆయన కుటుంబీకులతో కలిసి పూజలు చేశారు. అనంతరం కృష్ణానదిలో బోటుపై విహరించారు. సంగమేశ్వర ఆలయం పరిసరాలను వీక్షించారు.అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో సేదతీరేందుకు వచ్చిన జడ్జిని మర్యాదపూర్వకంగా కొల్లాపూర్ న్యాయవాదులు కలిసి సన్మానించారు.బాలీశ్వరయ్య,న్యాయవాదులు ఉపేందర్, కురుమూర్తి పాల్గొన్నారు.

రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ



స్ప్రింక్లర్ పైపులు అందజేస్తున్న సర్పంచ్

పెద్దకొత్తపల్లి: వెన్నచర్లలో సబ్సిడీ స్ప్రింక్లర్ పైపులను సర్పంచ్ సూర్యప్రతాప్‌గౌడ్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందించే స్ప్రింక్లర్ పైపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేపటి నుంచి రైతులకు ప్రభుత్వం 24 గంటల కరెంట్‌ను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బాలస్వామి, ఉపసర్పంచ్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరానికి స్వాగతం

కొల్లాపూర్: కొల్లాపూర్‌లో ప్రజలు కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో యువకులు అర్ధరాత్రి సమయంలో కేక్‌లు కట్‌చేసి ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. 2018 సంవత్సరానికి స్వాగతం చెప్పారు. పోలీసులు రోడ్ల వెంట గస్తీలు నిర్వహించారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ వెంకటసత్యనారాయణ, మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డితో పాటు పలువురు వేర్వేరు ప్రాంతాల్లో న్యూఇయర్ కేక్‌లు కట్‌చేశారు.



కొల్లాపూర్:కేక్ కట్ చేస్తున్న నాయకులు

నాయకుల శుభాకాంక్షలు

నియోజకవర్గ ప్రజలకు మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హర్షవర్ధన్‌రెడ్డి 2018 సంవత్సర శుభాకాంక్షలు వెల్లడించారు.



పెంట్లవెల్లి: రంగులు కొంటున్న మహిళలు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆదివారం కిరాణా షాపుల వద్ద హడావుడిగా పలువురు మహిళలు, చిన్నారులు రంగులు కొనుగోలు చేశారు.

వెండితెర



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: ఎంసీఏ
సత్యసాయి: 2 కంట్రీస్

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

పాన్‌గల్: మండలంలోని గోప్లాపూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ మనోహర్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు సిద్దయ్యతో పాటు 40 మంది కార్యకర్తలు శివానందం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాలో ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, రాజేష్, చంద్ర, రమేష్, నారాయణ, శివకుమార్, కల్వరాల నర్సింహ్మ ఉన్నారు.

- ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని వైనం
- ఇబ్బందులు పడుతున్న పాడి రైతులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

ప్రారంభమెప్పుడో..?

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని కుడికిళ్ల, మొలచింతలపల్లి, ఎల్లూరు గ్రామాల్లో మూగజీవుల వైద్యం నిమిత్తం ఐదు సంవత్సరాల క్రితం పూర్తి చేసిన భవనాలు నేటి వరకు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఎన్నోసార్లు ఆయా గ్రామాల ప్రజలు భవనాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి పశువైద్యం అందేవిధంగా చూడాలని ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, పశుపోషకులు ఆవేదన చెందుతున్నారు. 2014 సంవత్సరంలో మండలంలోని మూడు గ్రామాలకు పశువైద్యం నిమిత్తం రూ.7లక్షల 50వేలు ఒక భవనానికి వెటర్నరీ నిధుల నుంచి వెచ్చించి ప్రారంభించారు. ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు భూమిపూజ చేశారు. భవనాలు పూర్తయి ఐదేళ్లు కావస్తున్నా నేటి వరకు ప్రారంభానికి నోచుకోలేదు. కుడికిళ్ల, చింతలపల్లి, ఎల్లూరు గ్రామాలు నల్లమల అడవికి సమీపంలో ఉన్నాయి. ఆ గ్రామాల్లో పశువులు, గేదెలు అధిక సంఖ్యలో ఉన్నాయి. పశువులు, గేదెలకు ఎలాంటి రోగాలు వచ్చినా వైద్యం అందుబాటులో లేక కొల్లాపూర్‌పట్టణానికి తీసుకు రావాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మంత్రి జూపల్లి ప్రత్యేక చొరవ తీసుకుని గోపాలమిత్ర భవనాలను ప్రారంభించి ఆయా గ్రామాల ప్రజలపశువైద్యానికి అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. ప్రతి గ్రామంలో గోపాలమిత్రలు పనిచేస్తున్నా భవనాలు, సంబంధిత పరికరాలు లేక ఇబ్బందులకు గురై సరైన సమయంలో వైద్యం అందించలేకపోతున్నారని ప్రజలు అంటున్నారు. వేలకు వేలు జీతాలిస్తూ గోపాలమిత్రలను ఏర్పాటు చేశారు కానీ భవనాలను ప్రారంభించకపోవడంపై అసహనం వ్యక్తంచేస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఇప్పటికైనా స్పందించి భవనాలను ప్రారంభించాలని కోరుతున్నారు.



ఎల్లూరులో పూర్తయినా ప్రారంభానికి నోచుకోని గోపాలమిత్ర భవనం

అందుబాటులోకి తేవాలి..



గోపాలమిత్ర భవనాన్ని ప్రభుత్వ నిధుల నుంచి నిర్మించారు కానీ ప్రారంభించకుండా వదిలేశారు. ఆ భవనంలో ఇతరులు నివాసం ఉంటున్నారు. భవనం శిథిలావస్థకు చేరేలా ఉంది. ఇప్పటికైనా భవనాన్ని ప్రారంభించి పశువైద్యాన్ని అందుబాటులోకి తేవాలి.

– శ్రీనివాసులు, కుడికిళ్ల

ప్రారంభించడం లేదు..



ఐదు సంవత్సరాల క్రితం పూర్తయిన భవనం నేటి వరకు ప్రారంభానికి నోచుకోవడం లేదు. గ్రామంలో పశువులు చాలా ఉన్నాయి. రోగాలు వస్తే పట్టించుకునే పరిస్థితి లేదు. గోపాలమిత్ర భవనాన్ని అందుబాటులోకి తెచ్చి గ్రామంలోని పశువులకు వైద్యం అందించాలి.

– భాస్కర్, మొలచింతలపల్లి

Zone Guide

నేడు మెగా వైద్య శిబిరం

పెద్దకొత్తపల్లి: వెన్నచర్లలో సీపీఐ నాయకుడు లక్ష్మారెడ్డి వర్ధంతి సభ సందర్భంగా హైదరాబాద్ కార్పొరేట్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి వివిధ రకాల వ్యాధులకు మందులు అందజేస్తామని నిర్వాహకులు భూపేష్‌రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాల్మీకి బోయ గ్రామ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు గ్రామ వాల్మీకీబోయ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆసంఘం మండల నాయకులు బందని శంకర్, సురేష్, కుబేరుడు సమక్షంలో కమిటీ ఎన్నిక జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటస్వామి, గౌరవ అధ్యక్షులుగా బిచ్చన్న, ప్రధాన కార్యదర్శిగా నిరంజన్, ఉపాధ్యక్షుడిగా రాము, సహాయ కార్యదర్శులుగా ఎల్లస్వామి, శేఖర్, నర్సింహ్మలతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బోయ కులస్థుల సంక్షేమం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు.

టీ- మాస్ గ్రామ కమిటీ ఎన్నిక



టీమాస్‌కమిటీని ఎన్నుకుంటున్న దృశ్యం

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని ముకిడిగుండంలో టీ–మాస్ మండల కన్వీనర్ అశోక్‌నాయక్ ఆధ్వర్యంలో టీ–మాస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా క్రాంతికుమార్, ఉపాధ్యక్షుడిగా మల్లేష్, నరేందర్, సహాయ కార్యదర్శిగా గోపాల్, రవితోపాటు 18మందిని గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను వెలికితీస్తూ పరిష్కారం కోసం పోరాడేందుకు టీమాస్‌కమిటీలు వేస్తున్నామన్నారు. టీమాస్ ఫోరం నాయకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



అధికారులకు సూచిస్తున్న డీఆర్‌డీఓ

పాన్‌గల్: స్వచ్ఛభారత్ మిషన్(ఎస్‌బీఎం)పథకం ద్వారా గ్రామాల్లో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని డీఆర్‌డీఓ గణేష్ అన్నారు. ఆదివారం మండలంలోని దావాజిపల్లిలో ఆయన పర్యటించి మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహనకల్పించారు. ఆయన మాట్లాడుతూ బహిరంగ మల, మూత్ర విసర్జన లేని గ్రామాలుగా మార్చుకునేందుకు ప్రతిఒక్కరూసహకరించాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చిన లబ్దిదారులకు అధికారులతోమార్కింగ్ ఇప్పించారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఓ రాములు, ఉప సర్పంచు కృష్ణయ్య గౌడు, స్థానిక నాయకులు వెంకటయ్యయాదవ్, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

పెంట్లవెల్లి: మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సైదయ్య తెలిపారు.సామరస్యంగా వేడుకలు జరుపుకోవాలన్నారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ మండల నాయకులు రాజేష్, మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, సర్పంచ్ కోట్ల సురేందర్, పలు గ్రామాల సర్పంచ్‌లు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విద్యావిధానంలో మార్పులు చేయాలి

వీపనగండ్ల: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్య అందాలంటే నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుఛిజీ ఎం.ఆది, సీపీఎం సీనియర్ నాయకులు బాలస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 48వ ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, మనోహర్, బాలు,కురుమూర్తి, అశోక్, మధు, నర్సింహ్మ, మహేందర్, స్వామి తదితరులు ఉన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట గ్రామ రైతులు తమ పట్టా పాసుపుస్తకాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తహసీల్దార్ వెంకటరమణకు వినతిపత్రం ఇచ్చారు. భూ ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం చెప్పిన ప్రకారమే మంచాలకట్టలో 98 జీఓ ప్రకారం నీటి మునక ప్రాంతం కాబట్టి ప్రభుత్వం ఒక్కో రైతుకు రెండు, మూడు ఎకరాల చొప్పున గతంలో భూములు ఇచ్చారన్నారు. ఆ భూమినే చదు ను చేసి అధికారులకు చూపామని, ఈ మేరకు అధికారులు పరిశీలించి గ్రామసభ ఏర్పాటు చేసి 49 రైతుల పేర్లను ఎక్కించారన్నారు. కానీ కొంతమంది దళారులు బ్లాక్‌మెయిల్ చేస్తూ ఓ దినపత్రికలో వార్తలు రాయించారని ఆరోపించారు. ఈ మేరకు రైతులు, గ్రామపెద్దలు తీర్మానం చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ ఉస్సేన్, వార్డుమెంబర్ బాలస్వామి, గ్రామస్తులు శివుడు, రమేష్, రఘురాం, రోశన్న, తిరుపతయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తీర్చాలి

కొల్లాపూర్: పట్టణంలోని చౌనివీధిలో పదిరోజులుగా తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్‌భగీరథ పనుల్లో భాగంగా కాలనీలో పైప్‌లైన్ల నిర్మాణాల కోసం గుంతలు తవ్వారు. గుంతలు తీసే సమయంలో గతంలో ఏర్పాటుచేసిన తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోయాయి. వీటికి మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో కాలనీలో మంచినీటి ఎద్దడి నెలకొంది. సమస్యను నగరపంచాయతీ అధికారులకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని కాలనీకి చెందిన టీఆర్ఎస్ నాయకులు గోపాలమల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

వెలగని హైమాస్ట్ లైట్లు

ఊర్కొండ: మండలంలోని జగబోయిన్‌పల్లి గ్రామ పంచాయతీ చౌరస్తాలో నిర్మించిన హైమాస్ట్ లైట్లు నిరుపయోగంగా ఉన్నాయి. మూడేళ్ల క్రితం ఈ లైట్లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఒక్క నాడు కూడా వెలగలేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

- విద్యార్థులకు అందని సాంకేతిక విద్య
- పాఠశాలల్లో నిరుపయోగంగా కంప్యూటర్లు
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- పట్టించుకోని అధికారులు

బోధించేదెవరు?



ఊర్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా కంప్యూటర్లు

ఊర్కొండ: ప్రతి ఒక్కరికీ సాంకేతిక విద్యను అందించాలనేది ప్రభుత్వ ఆశయం. ఆశయం బాగున్నా అమలులో విఫలం కావడంతో విద్యార్థులకు ఆ విద్య అందడం లేదు. కంప్యూటర్‌పై బోధించే సిబ్బంది లేక విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను పదేళ్ల క్రితం అందుబాటులోకి తెచ్చారు. భవిష్యత్‌లో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. వివిధ పాఠశాలకు కంప్యూర్లు అందజేత పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ విద్యను అందించాలని ప్రభుత్వం భావించింది. ఇందుకోసం మండలంలోని మాదారం, ఊర్కొండపేట, రాచాలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లు పంపిణీ చేశారు. అయితే కంప్యూటర్‌పై అవగాహన కల్పించడానికి సిబ్బంది కొరతతో అవి నిరుపయోగంగా ఉన్నాయి.



ప్రైవేట్ ఏజెన్సీలకు బాధ్యతలు

కంప్యూటర్‌పై అవగాహన కల్పించడానికి ప్రైవేట్ ఏజెన్సీలకు బోధన బాధ్యతలను అప్పగించారు. ఏజెన్సీల కాల పరిమతి తరువాత కంప్యూటర్ విద్యను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లు దుమ్ముపట్టి మూలన పడ్డాయి. ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసినా ఫలితం లేకుండా పోతోంది. గత నాలుగేళ్లుగా కంప్యూటర్ విద్యను అందించడానికి తగిన బోధన సిబ్బందిని నియమించక పోవడంతో కంప్యూటర్ విద్య విద్యార్థులకు దూరమైంది.

ఉపాధ్యాయుడికే బాధ్యతలు



కంప్యూటర్ విద్యను అందించడానికి ఇప్పటివరకు బోధకులను నియమించలేదు. పాఠశాలల్లో పని చేసే ఒక ఉపాధ్యాయుడికి బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– భానునాయక్, ఎంఈఓ, ఊర్కొండ

ఈ ఏడాదైనా కంప్యూటర్ విద్య అందించాలి

ఈ ఏడాదైనా కంప్యూటర్ విద్య అందించేందుకు ఇన్‌స్టక్టర్లను నియమించాల్సిన అవసరం ఉంది. ప్రతి పాఠశాలకు కంప్యూటర్ బోధకుడిని నియమిస్తే ప్రభుత్వ లక్ష్యం కొంతమేర నెరవేరే అవకాశం ఉంది.

న్యూస్ బాక్స్

భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

చారకొండ: డిండి ఎత్తిపోతల కోసం భూములు కోల్పోతున్న రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కాయితి విజయకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిండి–ఎత్తిపోతల పథకంలో భాగంగా చారకొండ మండలం గోకారం వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్‌తో 1550 ఎకరాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఎకరాకు రూ.12లక్షలు చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు బాల్‌రాంగౌడ్, భాస్కర్‌రెడ్డి, పగిల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

90శాతం వివరాల నమోదు

కల్వకుర్తి రూరల్: భూప్రక్షాళన అనంతరం కంప్యూటర్‌లో భూవివరాల నమోదు 90శాతం పూర్తి చేశామని తహసీల్దార్ మంజుల తెలిపారు. ఆదివారం సెలవు అయినా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన తేదీ ప్రకారం పనులు పూర్తి చేయడానికి సెలవుల్లో సైతం పనులు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

చెట్టు పన్ను రద్దుపై గీత కార్మికుల హర్షం



మాట్లాడుతున్న నాయకులు

చారకొండ: గీత కార్మికులు ప్రభుత్వానికి చెల్లించే చెట్టు పన్ను రద్దు చేస్తున్నట్లు మంత్రి పద్మారావు ప్రకటించడంపై చారకొండ మండల గౌడ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం చారకొండ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవారి జంగయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఎస్‌టీ విధానం రద్దుచేసి సొసైటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గురువయ్యగౌడ్, నాయకులు నారయ్యగౌడ్, వెంకటేష్, సురేష్, ప్రతాప్, మల్లేష్, సంతోష్, ఆంజనేయులు,పాండు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

కల్వకుర్తి రూరల్: స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆదివారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఎంపీపీ రామేశ్వరమ్మ, ఎంఈఓలు భానూనా యక్, శంకర్‌నాయక్, పీఆర్‌టీయూ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో..

కల్వకుర్తి: రెడ్డిసేవా సమితి క్యాలెండర్‌ను తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో నియోజకవర్గ రెడ్డి బంధుమిత్రుల మధ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎంపీపీ రామేశ్వరమ్మ, మిర్యాల పావని, డాక్టర్లు దామోదర్ రెడ్డి, హరికాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భూపతి రెడ్డి, రెడ్డి బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాసవీక్లబ్ సేవలు విస్తృతం చేయాలి

కల్వకుర్తి రూరల్: వాసవీ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయాలని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వాసవీక్లబ్ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, సౌజన్య, రమేష్ బాబు, హరికృష్ణ, రమేష్, సురేష్, దాచెపల్లి మనోహర్, నీల లింగం, గోపాల్, స్వాతి, బాదం హరీశ్, చంద్రయ్య, సాయిలక్ష్మి, అలివేలమ్మ పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న సభ్యులు

సాక్షి
మన కల్వకుర్తి
నాగర్‌కర్నూల్
సోమవారం | జనవరి | 1 | 2018


వెండితెర



కల్వకుర్తిలో..
పార్థసారధి : ఆక్సిజన్
అశోక : ఇంద్రసేన
నేషనల్ : జవాన్

కోటి ఆశలతో..

- కొత్త ఏడాదికి స్వాగతం
- కేకుల కొనుగోలులో యువత నిమగ్నం
- సందడిగా మారిన కల్వకుర్తి పట్టణం



కల్వకుర్తి టౌన్: కేకులు విక్రయిస్తున్న బేకరీ నిర్వాహకులు

కల్వకుర్తి టౌన్: చిన్న, పెద్ద తేడా లేకుండా 2017కు వీడ్కోలు పలికి, 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి అందరూ సిద్ధమయ్యారు. ఆదివారం రాత్రి పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పి యువత సంబరాలు చేశారు. పలు కాలనీలు, వీధుల్లో రాత్రి 12గంటల తర్వాత కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరు చెప్పుకున్నారు. ప్రధాన రహదారిపై, చౌరస్తాలలో తనిఖీలు చేశారు. డ్రంక్‌అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కాగా ఈ ఏడాది గ్రీటింగ్ కార్డులు కనుమరుగయ్యాయి. కేవలం రంగుల దుకాణాలు మాత్రమే వెలిశాయి. నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడానికి పట్టణవాసులు పలు బేకరీలలో తయారు చేసిన కేక్‌లను విక్రయించారు. దీంతో కేక్‌లకు భలే గిరాకీ పెరిగింది. కల్వకుర్తిలోని అన్ని ప్రధాన కూడళ్లలో ఎటు చూసినా జనాలతో కిక్కిరిసిపోయింది. ఒకవైపు వారాంతపు సంత, మరోవైపు నూతన ఏడాదికి స్వాగ తం పలకడానికి కేకులను కొనేందుకు బేకరీల వద్ద జనాలు ఎక్కువగా కనిపించారు. కేకులను అరకిలో, కిలో, రెండు కిలోల కేకుల ను అందుబాటులో ఉంచారు. కేవలం పట్ట ణంలోనే 300–500 కిలోల మధ్య కేకులు అమ్ముడయ్యాయని బేకరీ నిర్వాహకులు తెలిపారు. మహిళలు కూడా నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి ఇంటి ఎదుట వేసే ముగ్గులను రంగులతో అలంకరించడానికి రంగులను కొంటున్నారు.

చారకొండ: మండలంలో కొత్త ఏడాది వేడుకలకు సర్వం సిద్ధమవుతున్నారు. ఇళ్ల ముంగిట వేసే ముగ్గుల రంగులు విక్రయించడానికి ఆదివారం చారకొండలో సిద్ధంగా ఉంచారు. కేక్‌లు విక్రయించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



కల్వకుర్తి టౌన్: విక్రయానికి సిద్ధంగా రంగులు



కల్వకుర్తి టౌన్: జనాలతో కిక్కిరిసిన వారాంతపు సంత



చారకొండలో రంగుల విక్రయాలు

క్రీడాకారులకు ఘనస్వాగతం



క్రీడాకారులను సన్మానిస్తున్న గణేశ్

కల్వకురి రూరల్: జాతీయస్థాయి పెంకాక్ శిలాక్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన తెలంగాణ క్రీడా బృంధానికి తెలంగాణ జాగృతి జిల్లా సమాఖ్య అధ్యక్షుడు ధారమోని గణేశ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఆదివారం సికింద్రాబాద్ స్టేషన్‌లో క్రీడాకారులకు స్వాగతం పలపికి పూలమాలలతో సన్మానించారు. కల్వకుర్తి ప్రాంతం నుంచి జాతీయస్థాయి పోటీలకు తొలిసారి పాల్గొని వెండి పథకం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. థాయిలాండ్‌లో జరిగిన పోటీల్లో వీరు ప్రతిభ చూపారు. బృందంలో మాస్టర్ కిరణ్‌నాయక్, సతీశ్, ఆరిఫోద్దిన్ సురేవ్, అనూష, ఆంజనేయులు తదితరులు ఉన్నారు. స్వాగతం పలికిన వారిలో యోగేశ్, మదన్, రాజు, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

వంగూరు: మండలంలోని మాచినోని పల్లికి చెందిన నిజామొద్దీన్ (70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మండల కాంగ్రెస్ నాయకులు జైపాల్‌రెడ్డి, నవీన్ రెడ్డి, బసవరాజు, శ్రీకాంత్, నందు, చంద్రయ్య, రవి, శ్రీనులు పరామర్శించి రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు.

‘రెడ్డి’ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

వెల్దండ: రెడ్డి కులస్తుల కార్పొరేషన్‌కు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన రెడ్డిసేవా సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో గోలి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు మోహన్‌రెడ్డి, గట్ల కేశవరెడ్డి, భూపతిరెడ్డి, లక్ష్మారెడ్డి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న సభ్యులు

ఊర్కొండ: మండల కేంద్రంలో అనిరుద్ రెడ్డి యువసేన మండల అధ్యక్షుడు ఆరీఫ్ ఆధ్వర్యంలో అనిరుద్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఊర్కొండ గేటు వద్ద కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు తిరుపతిరెడ్డి, అశోక్, దయాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు

వెల్దండ: ఉద్యోగి బాధ్యతగా పనిచేస్తేనే సమాజంలో గుర్తింపు వస్తుందని కల్వకుర్తి డీఎస్పీ ఎల్‌సీ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ రాజయ్య పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రాజయ్యను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీఐలు గిరికుమార్‌కల్కోట, మల్లికార్జున్‌రెడ్డి, ఎస్ఐలు ముత్యాల రామ్మూర్తి, వీరబాబు, బాలకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రాజకీయనాయకులు, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాజయ్యను సన్మానిస్తున్న డీఎస్పీ ఎల్‌సీ నాయక్

కొట్రలో గ్యార్వీ వేడుకలు



కొట్రలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

వెల్దండ: మండలంలోని కొట్ర గ్రామంలో ఆదివారం గ్యార్వీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చీమర్ల అర్జున్‌రెడ్డి, దస్తగిరి, రాజుచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావంతో మెలగాలి



శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

కల్వకుర్తి రూరల్: సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆదివారం పట్టణ సమీపంలోని జయప్రకాశ్‌నగర్ తండాలో జరుగుతున్న బ్రహోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్సీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మేళతాళాలు కోలాటాల నడుమ ఆయన ఆలయాన్ని సందర్శించారు. సీతారాములు కల్యాణోత్సవాన్ని తిలకించారు. వివిధ ఆలయాల్లో పూజలు చేశారు. జయప్రకాశన్‌గర్ ఉత్సవాల్లో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మార్కెట్ చైర్మన్ విజితారెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, నగర పంచాయతీ చైర్మన్ శ్రీశైలం, నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, రాములు, రాకేశ్ శర్మ, మోహన్‌రెడ్డి, విజయ్ గౌడ్, రామరాజు, సుదర్శన్‌రెడ్డి, రవితేజ, సంజీవ యాదవ్, ఆలయ చైర్మన్ హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సద్వినియోగం చేసుకోవాలి

సంతోష్ సంపత్, ఏపీఎం

(అంశం : స్వశక్తి సంఘాలు)



ఊర్కొండ: స్వశక్తి సంఘాలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం సంతోష్ సంపత్ తెలిపారు. ఆదివారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని స్వయం శక్తి సంఘాలు ఉన్నాయి.?

జవాబు: మండలంలోని 12 గ్రామాల్లో 16 గ్రామ సంఘాలు, 373 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి.

ప్రశ్న: ఎన్ని సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రుణాలు ఇప్పించారు.? వారి నుంచి రికవరీ ఎలా ఉంది.?

జవాబు: 2016–17లో 212 సంఘాలకు రూ.4.95కోట్ల రుణాలు ఇప్పిం చాం. 99శాతం రికవరీ ఉంది.

ప్రశ్న: స్త్రీ నిధి సహకార సంఘం ద్వారా ఎన్ని సంఘాలకు రుణాలు ఇచ్చారు.?

జవాబు: 2016–17లో స్త్రీ నిధి కింద రూ.1.55కోట్ల రుణాలు 249 సంఘాలకు, 458మంది సభ్యులకు అందజేశాం.

ప్రశ్న: మండలంలో ఎన్ని వీవో సంఘాలు ఉన్నాయి.?

జవాబు: మండలంలోని 16 వీఓ సంఘాలు రెగ్యులర్‌గా పొదుపు చేస్తున్నాయి. రుణాల రికవరీ 99శాతం ఉంది.

ప్రశ్న: స్వయం శక్తి సంఘాల్లో ఉన్న మహిళ కుటుంబాల పిలలకు ఉపకార వేతనాలు అందుతున్నాయా.?

జవాబు: 2014–15లో మండలంలోని 287 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.1200 చొప్పున అందజేశాం.



* బోరవెల్లిలో జాతర ప్రారంభం
* వేలాదిగా తరలివచ్చిన భక్తులు
* రేపు చెన్న కేశవస్వామి రథోత్సవం

చెన్నకేశవస్వామి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

కల్యాణం.. కమనీయం

మానవపాడు(అలంపూర్): మండల పరిధిలోని బోరవెల్లిలో ఆదివారం జరిగిన చెన్నకేశవస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అర్చకులు, వేదపండితులు చెన్నకేశవుడిని భూదేవి, శ్రీదేవిలను చూడముచ్చటగా తయారుచేసి కల్యాణానికి తీసుకొచ్చారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా కల్యాణ ఘడియ కొనసాగింది. సాయంత్రం నుంచి రాత్రి వరకు అంకురార్పన, బేరిపూజ, పుణ్యావాచనంతోపాటు హంసవాహనంపై స్వామి ఊరేగింపును నిర్వహించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు.



బోరవెల్లిలో కల్యాణం అనంతరం పూల అలంకరణలో భూదేవి, శ్రీదేవి విగ్రహాలు

రథోత్సవానికి సన్నాహాలు..

ఈనెల 2వ తేదీ రాత్రి 10 గంటలకు స్వామి రథోత్సవం నిర్వహిస్తారు. కన్నులవిందుగా సాగే రథోత్సవాన్ని తిలకించడానికి మండల ప్రజలతో పాటు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు. ఐదు రోజులపాటు నిత్య హోమం, పూజలతోపాటు, దేవతా మూర్తుల ఆహ్వానం, గరుడపతం తదితర కార్యక్రమాలు జరుగుతాయి.

చౌళుల కాలంనుంచే..

గద్వాల్ కోట నిర్మాణం జరుగకముందే 12వ శతాబ్దంలో చౌళులు పాలించే సమయంలో గిరమ్మ అనే రాణి ఈ ఆలయాన్ని నిర్మించిందని పెద్దలు చెబుతారు. ఆలయానికి చేరుకోవాలంటే ఏడు వాకిళ్లు, ఏడు బోడ్రాయిలు దాటితే కాని చెన్నకేశవుడు దగ్గరకు చేరుకోలేని విధంగా నిర్మాణం జరిగింది. అలాగే పాత శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణాలు కూడా ఆ కాలంలోనే జరిగాయి. సూర్యుడు అస్తమించే సమయంలో ఆ సూర్య కిరణాలు చెన్నకేశవుడు పాదలపై పడే విధంగా ఈ నిర్మాణం జరిగింది. అది కూడా మూడు రాత్రుల్లోనే ఒకేరాతితో ఈ ఆలయ నిర్మాణం జరుగడమే ప్రత్యేకం. ప్రస్తుతం చుట్టూ కందకం, శిథిలమైన బురుజు, ఆలయం మాత్రమే ఉన్నాయి. ఒక్క చెన్నకేశవస్వామి ఆలయం మాత్రం చెక్కుచెదరకుండా ఇంకా అలాగే ఉంది. అప్పటినుంచి ఇప్పటివరకు అదే సంప్రదాయం కొనసాగిస్తూ కల్యాణం అనంతరం చెన్నకేశవస్వామితో పాటు భూదేవి, శ్రీదేవి విగ్రహాలను గ్రామం పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఐదు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు.

ఆధ్యాత్మికం



ఆలయ ఆవరణలో కోనేరు

సుందరగిరి ముస్తాబు

నేటినుంచి అప్పరాలలో జాతర
- తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం
- తరలిరానున్న వేలాది భక్తులు

కొత్తకోట: మండల పరిధిలోని అప్పరాల గ్రామశివారులో వెలసిన పరమేశ్వర స్వామి జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. సంక్రాంతి పండుగ మాసంలో పరమేశ్వరుడి జాతర నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. ఈ మేరకు సుందరగిరి కొండను నిర్వాహకులు చూడముచ్చటగా ముస్తాబు చేశారు.

శతాబ్దాల కిందటినుంచే..

సుమారు 200 సంవత్సరాల కిందట కొందరు మునులు ఇక్కడి గుహలో తపస్సు చేసి పరమశివున్ని ప్రసన్నం చేసుకొని శివలింగాన్ని ప్రతిష్ఠించుకున్నారని చెబుతారు. ప్రతి ఏడాది పుష్య మాసంలో పౌర్ణమికి దగ్గరగా ఉండే సోమవారం రోజు స్వామి వారి ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. జాతర సందర్భంగా ఆదివారం రాత్రి స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్త క్రీ.శే.రామళ్ళ అంపయ్య స్వగహం నుంచి సుందరగిరి గుట్టపైకి పల్లకీ సేవ నిర్వహించారు.

పూజా కార్యక్రమాలు..

సోమవారం ఉదయం 6 గంటల నుంచి స్వామి వారికి అభిషేకం, రాత్రి 9గంటలకు మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, అన్నదాన కార్యక్రమాలు సాగుతాయి. అర్ధరాత్రి 11 గంటల నుంచి వీరభద్రుని నందికోళ్ల సేవలు ఉంటాయి. మంగళవారం తెల్లవారుజామున భక్తులు భగభగ మండుతున్న నిప్పులపై అగ్ని గుండ ప్రవేశం చేసి వారి భక్తిని చాటుకుంటారు. ఈ వేడుక ముగిసిన తర్వాత జాతర ప్రారంభం అవుతుంది.







అలంకరణలో చెన్నకేశవస్వామి

ఏర్పాట్లు పూర్తి

జాతరను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశాం. ఈ ఏడు సుమారు 40 వేలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఆలయం ప్రాంగణంలో వీరభద్రుడికి నందికొళ్ల సేవ నిర్వహించిన అనంతరం అగ్నిగుండం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం.

– మాసన్న, సర్పంచు, అప్పరాల





సుందరగిరి ఆలయ ముఖద్వారం

18నుంచి చెన్నకేశవస్వామి ఉత్సవాలు

ప్రారంభమైన అధ్యయన ఉత్సవాలు

జడ్చర్ల టౌన్: గంగాపూర్‌లో పేరుగాంచిన శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ప్రతిఏటా ధనుర్మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈనెల18 నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఆలయ గర్భగుడితోపాటు ప్రాకారాలను శుభ్రం చేస్తున్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో భారీకేడ్లు, షెడ్డుల నిర్మాణాలు పూర్తి చేశారు. భక్తుల విరాళాలతో యాగశాల నిర్మాణం చేస్తున్నారు. ఇప్పటివరకే టెంకాయలు, తలనీలాలు, ప్రసాదాల వేలం పూర్తయింది. ప్రతి ఏటా నారాయణపేట, మరికల్, మక్తల్, కోస్గి, కొడంగల్‌తో పాటు కర్నాటక, మహారాష్ట్ర నుంచి 2 నుంచి 3లక్షల మంది భక్తులు దర్శించుకునేందుకు వస్తుంటారు. ఈ సారి సంఖ్య పెరిగే అవకాశముందని భావించి అందుకు తగ్గట్టే ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.







ఆలయానికి రంగులు వేస్తున్న కార్మికులు, పూజల్లో పాల్గొన్న భక్తులు

ముహూర్తం ఖరారు

- 27నుంచి మన్యంకొండ బ్రహ్మోత్సవాలు
- 31న రథోత్సవం
- ఏర్పాట్లు ప్రారంభించిన పాలకవర్గం

దేవరకద్ర రూరల్: మన్యంకొండ శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. స్వామివారి ఉత్సవాలు ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని ఈనెల 31న నిర్వహించాలని పాలకవర్గం నిర్ణయించింది. ప్రతి ఏడాది స్వామివారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. రెండు రోజుల్లో ఆలయం మొత్తానికి సున్నం వేయనున్నారు. అలాగే బ్రహ్మోత్సవాల ప్రచారంలో భాగంగా పోస్టర్ల ముద్రణ కూడా పూర్తవుతుంది. సంక్రాంతి పండుగ తర్వాత పోస్టర్‌ను విడుదల చేస్తారు. నెలరోజుల పాటు జరుగే ఈ ఉత్సవాలకు జిల్లా నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కొన్నివేల మంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివస్తారు.

నిత్యం విశేష సేవలు

ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి వారంరోజుల పాటు ప్రతిరోజు రాత్రి స్వామివారికి విశేష సేవలు నిర్వహిస్తారు. దీనికి గాను అర్చకులు వారి ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ ఉత్సవాలు ముగిసిన నెల రోజుల తర్వాత దిగువ కొండ వద్ద నున్న శ్రీ అలివేలుమంగ తాయారు ఉత్సవాలు కూడా ప్రారంభమవుతాయి. దానిని దృష్టిలో పెట్టుకొని కూడా కొండపైన, దిగువ కొండ వద్ద చేసే కార్యక్రమాలపై దేవస్థానం నిర్వాహకులు ఆళహరి మధుసూదన్‌కుమార్, ఈఓ వెంకటాచారి సిబ్బందితో నిత్యం సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ ఏడాది కూడా భక్తుల రద్దీకి తగ్గట్టు వసతులు కల్పించే పనిలో నిమగ్నమై ఉన్నారు.



మన్యంకొండ దేవస్థానం

గోవిందా.. హరి గోవిందా..



ఇటిక్యాల : పెద్దదిన్నెలో రథాన్ని లాగుతున్న భక్తులు

- పెద్దదిన్నెలో మార్మోగిన గోవింద నామం
- వైభవంగా వేంకటేశ్వరుడికి రథోత్సవం

ఇటిక్యాల(అలంపూర్): మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో గోవింద నామస్మరణం మార్మోగింది. శనివారం రాత్రి 12 గంటలకు వేంకటేశ్వరస్వామి రథోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అశేష భక్త జన సమూహం మధ్య యువకుల కేరింతలు.. డప్పుల మోలు మోగుతుండగా స్వామివారం రథం ముందుకు సాగింది. ఆదివారం ఉదయం జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, అలంపూర్ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని పూజలు చేశారు.

బాలానగర్ : చిన్నరేవల్లిలో నిర్వహించిన శకటోత్సవంలో మంత్రి లక్ష్మారెడ్డి



చిన్నరేవల్లిలో శకటోత్సవం

బాలానగర్: మండలంలోని చిన్నరేవల్లిలో ఉత్సాహంగా శకటోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పెద్దరేవల్లిలో శివ పార్వతుల కల్యాణం జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నరేవల్లిలో శకటోత్సవాన్ని ప్రారంభించారు. కాసేపు ఎద్దులబండిపై ఊరేగి ఉత్సాహపరిచారు. పెద్దరేవల్లిలోని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మాటిచ్చారు. అటునుంచి గుట్టపై ఉన్న బండరాళ్లపై కాసేపు సేదతీరారు. అనంతరం మిషన్ భగీరథ పనులను పార్టీ నాయకులు, కార్యకర్తలతో వెళ్లి పరిశీలించారు.



బాలానగర్ : పెద్దరేవల్లి గుట్టపై సేదతీరుతున్న మంత్రి లక్ష్మారెడ్డి